# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 10, నవంబర్ 2024 | 16 పేజీలు


## విజయవంతంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించాలి






2లో...

సర్వే షెడ్యూలపై ముందస్తు ప్రచారం చేయాలి

సర్వే నిర్వహణపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: విజయవంతంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.

2 లో..

# ఐఎంఎల్ డిపో పై షాడో పెత్తనం



ఐఎంఎల్ డిపో సమాచారం ఎలా బయటకు వచ్చిందని ఆరా

డిపో సిబ్బందిపై ఆగ్రహం..

నిఘా నేత్రం కనుమరుగైపోయింది

కరీంనగర్ బ్యూరో, ప్రభాత వార్త: అక్కడ రూల్స్ ఉండవు.. నిఘా నేత్రాలు పనిచేయవు.. ఇంకేముంది వారు ఆడిందే ఆట పాడిందే పాట.. ఉన్నతాధికారులు వారంలో ఎప్పుడో ఒకసారి కార్యాలయానికి వచ్చి ముడుపుల లెక్క చేసుకొని, అంత చక్కబెట్టుకొని వెళ్తుంటారు. సెలవులు పెట్టకుండా, ఎలాంటి కట్టింగ్ అనేది లేకుండా ప్రతినెల జీతాలు మాత్రం తీసుకుంటారు....కరీంనగర్ పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న ఐఎంఎల్ డిపో మద్యం పంపిణిలోనూ, రవాణా లోనే పెద్ద ఎత్తున గోల్ మాల్ జరుగుతుంది. ఇదంతా డిపో మేనేజర్, అక్కడ పని చేసే సిబ్బంది కనుసన్నల్లోనే జరుగుతుంది. వారికి వాటాలు ఇచ్చేవారికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ మద్యం ఎక్కువ తరలిస్తారు. లేదంటే రేషన్ పద్ధతిలో మద్యం పంపిణీ చేస్తున్నామని వైన్స్ షాప్స్ యజమానులతో చెప్తున్నట్లు సమాచారం.. ఇక డిఎం షాడో, డిపోలో జరిగే అవినీతి సమాచారం బయటకు ఎలా వస్తుందని ఆరా తీయడం మొదలు పెట్టినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

2 లో..



## దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త: మలేషియాలో జరుగుతున్న మలేషియా తెలంగాణ అసోషియేషన్ ( మైటా) దశాబ్ది ఉత్సవాల వేడుకల్లో పాల్గొనటానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు శనివారం హైదరాబాద్ నుండి మలేషియాకు వెళ్లారు.



2లో...



అంబేద్కర్ చౌక్‌లో ధర్నా.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అరెస్టు..

పోలీసుల తోపులాట.. అస్వస్థతకు గురైన ఎమ్మెల్యే..

పోలీసులను అడ్డుకున్న దళితులు

హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన మాజీ మంత్రి గంగుల

2 లో..

# దళిత బంధుపై దద్దరిల్లిన హుజూరాబాద్



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: దళిత బంధు రెండోవ విడుత నిధులు తక్షణమే విడుదల చేయాలంటూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో వేలాది మంది దళితులు, శనివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటికి చేరుకుని తమ వెంట వచ్చి, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించాలంటూ వారు డిమాండ్ చేయడంతో, వారితో కలిసి అంబేద్కర్ చౌక్ వద్దకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి రావడంతో, అక్కడ పరిస్థితులు చేజారిపోయి, ఉద్రిక్తకర వాతవారణం నెలకొంది. అయిపోయాయి.

# విజయవంతంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి...

శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క జిల్లాల కలెక్టర్లతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభోత్సవం సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర సిఎస్ శాంతి కుమారితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే నిర్వహణకు హౌస్ లిస్టింగ్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలెక్టర్లు విజయవంతంగా పూర్తి చేసినందుకు అధికార యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. హౌస్ లిస్టింగ్ కార్యక్రమంలో వచ్చిన ఇండ్ల సంఖ్య ఆధారంగా ప్రతి 150 ఇండ్లకు ఒక ఎన్యూమరేటర్, 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్‌వైజర్‌లను నియమించుకొని సర్వే చేపడుతున్నామని డిప్యూటీ సిఎం తెలిపారు. 15 రోజుల పాటు నిరాటకంగా సర్వే చేయాలని, ఒక కుటుంబాన్ని కూడా వదలకుండా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. సర్వే షెడ్యూల్ సంబంధించి ముందస్తుగా గ్రామాలలో, వార్డులలో సమాచారం అందించాలని, ఏ సమయంలో సర్వే బృందాలు ఇండ్లకు వస్తాయో విస్తృతంగా ప్రచారం చేయాలని, సర్వే సమయంలో కుటుంబ సభ్యులు ఇంటి వద్ద అందుబాటులో ఉండే విధంగా ముందస్తు సమాచారం అందించాలనని డిప్యూటీ సిఎం సూచించారు. సర్వే నిర్వహణ సమయంలో ప్రజలు ఎక్కడైనా ఎందుకు సమాచారం సేకరిస్తున్నారని అడిగితే అధికారులు వివరించాలని, ఈ సర్వే కారణంగా ఎటువంటి ప్రభుత్వ పథకాలు కోత విధించడం ఉండదని తెలియజేయాలని, ప్రజల అపోహలను



దూరం చేసి సంపూర్ణ వివరాలు సేకరించాలని డిప్యూటీ సిఎం అధికారులను ఆదేశించారు. ప్రతి ఎన్యూమరేటర్ చేసే సర్వేలో కనీసం 10శాతం మేర ఇండ్లను సూపర్ వైజర్ క్రాస్ చెక్ చేసుకోవాలని డిప్యూటీ సిఎం సూచించారు. సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డిప్యూటీ సిఎం ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య, సురేష్, జిల్లా పరిషత్ సిఈఓ, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు



మొదటి పేజీ తరువాయి...

మలేషియాకు వెళ్లిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఎయిర్‌పోర్టులు తెలుగువారు ఘనస్వాగతం పలికారు. మంత్రి వెంట ఎమ్మెల్సీ టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు. కాగా మలేషియాలోని కౌలాలంపూర్‌లోని మాట్రేడ్ ఎగ్జిబిషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌లో తెలంగాణ అసోషియేషన్ మైటా దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్నారు. పదవ వార్షికోత్సవం సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు ఆసమావేశంలో తన ప్రసంగం చేశారు.

# దళిత బంధుపై దద్దరిల్లిన హుజురాబాద్

మొదటి పేజీ తరువాయి...

అధికార పార్టీ నేతల ఒత్తిడిలకు తలొగ్గిన హుజురాబాద్ పోలీసులు ప్రజాస్వామ్యాన్ని మరిచిపోయి, అధికార పార్టీ నాయకుల మెప్పు కోసం ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని, ఆయన అనుచరులను పదుల సంఖ్యలో పోలీసులు.. కస.. పిస.. తోసేస్తూ, నలిపేస్తూ, బలవంతాన పోలీస్ వ్యాన్‌లో ఎక్కిస్తున్న తరుణంలో అంబేద్కర్ చౌక్, బాబా సాహెబ్ అంబేద్కర్ సాక్షిగా పరిస్థితులు తలకిందులు అయిపోయాయి. అప్పటికే పోలీసుల పెనుగులాటలో సొమ్మసిల్లిపోయి శ్వాస ఆడుతూలేదని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పోలీసులతో మొరపెట్టుకోవడంతో పోలీస్‌స్టేషన్ నుండి హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనితో పట్టణంలో పరిస్థితులు చేయిదాటిపోయే ప్రమాదానికి వచ్చాయి. హుజురాబాద్ అంబేద్కర్ చౌక్ వద్ద జరిగిన సంఘటన సామాజిక మాధ్యమాలలో క్షణాలలో ప్రసారం కావడంతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటిఆర్), మాజీ మంత్రి తన్నీర్ హరీష్‌రావు, మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్‌లు కౌశిక్‌రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండించారు. హుటాహుటిన మాజీ మంత్రి గంగుల కమలాకర్ హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. కౌశిక్‌రెడ్డి ఎడమచేయి బెణకడంతో, అప్పటికప్పుడే కట్టుకట్టిన వైద్యులు గంగుల కమలాకర్ సూచన మేరకు కరీంనగర్‌లోని అపోలో రిచ్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి, వైద్యం అందిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, హుజురాబాద్ నియోజకవర్గం అంటేనే రాష్ట్రంలో ఈరోజు అధికార పార్టీకి కొరకరాని కొయ్యగా మారిందంటూ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గగ్గోలు పెడుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఆనాడు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడలేని రాజకీయాలు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో గత 10 నెలలుగా కంపటి అంటుకుని, రాజకీయ పార్టీలలో ఆధిపత్య పోరుకోసం అంత పోగొసురుతున్నాయి. ఆనాడు రాష్ట్రానికే ఆదర్శంగా హుజురాబాద్‌ను దళితబంధు పథకంను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, 18500 కుటుంబాలను ఎంపిక చేసి, 10 లక్షల రూపాయల చొప్పున వివిధ ఉపాధి యూనిట్లకు మంజూరు చేసారు. ఇంక సుమారు 4500 మందికి 50వేలు మొదలుకుని, 5లక్షల వరకు రెండోవ విడుత దళితబంధు నిధులు లబ్ధిదారులకు అందవల్సి ఉండడంతో, దళితుల ఈ పథకాన్ని అన్ని రాజకీయ పార్టీలు వారి మనుగడకోసం, దళితులను వాడుకుంటున్నారు. ఎమ్మెల్యేగా పాడి కౌశిక్‌రెడ్డి గెలుపొందిన తర్వాత దళితులకు దళితబంధు పథకం కింద మొదటి విడుత అందిన వారికి, రెండోవ విడుత పూర్తి సొమ్ములు వచ్చే విధంగా కృషి చేస్తానని, ఆనాడే వారికి మాట ఇచ్చారు. 10నెలలు అయిన 10 నయాపైసలు రాకపోవడంతో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దళితుల ఒత్తిడి పెరిగిపోయింది. దీనితో ఈనెల 9న శనివారం హుజురాబాద్‌లోని తన ఇంటి వద్ద దళితబంధు రెండోవ విడుతకు సంబంధించిన పూర్తి డబ్బులు అందని లబ్ధిదారుల నుండి దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం ఆయన చేపట్టారు. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభం కాకముందే ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దళితులను ఉద్దేశించి ప్రసంగం ప్రారంభించడంతో, అందరు కలిసి అంబేద్కర్ విగ్రహం దగ్గరకు వెళ్లి పూలమాల వేసి వినతి పత్రం అందజేసి, ధర్నా చేద్దామని, దళితులు పట్టుబట్టడంతో, ఎమ్మెల్యే వారి వెంట వెళ్లవల్సి వచ్చింది. పోలీసులు వారించినప్పటికి అక్కడికి అధిక సంఖ్యలో వచ్చిన దళితులు సిఎం డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. అనంతరం ధర్నాకు దిగడంతో, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి, పోలీసులకు



తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. అప్పటికే పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించిన అధికారులు, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డితో పాటు ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధికశ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, మొలుగు సృజన, పూర్ణచందర్, మారపెల్లి సుశీలతో పాటు పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

**నా ప్రాణాలకు సిఎం రేవంత్‌రెడ్డితో ముప్పు ఉంది.. కౌశిక్ బావావేద్వేగం..** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిత్యం ఏదో ఒక తప్పిదాలు చేస్తూ.. రాష్ట్ర ప్రజలను వంచనకు గురిచేస్తుందని, వారి తప్పిదాలను ప్రశ్నించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, తనను చంపడానికి పోలీసులను ఆదేశాలు ఇచ్చాడని, ఆయనతో నాకు ఎనాటికైన ప్రాణభయం ఉందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి బావావేద్వేగంతో మాట్లాడారు. తన ప్రాణాలు తీసిన, తనను నరికి చంపిన దళితబంధుకు రెండోవ విడుత నిధులు వచ్చే వరకు తన పోరాటం ఆగదని కౌశిక్‌రెడ్డి అన్నారు. దళితబంధు పథకం కింద ప్రతి దళితునికి 12లక్షల ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, వెంటనే ఆ నిధులు విడుదల చేయాలని కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలో రెండోవ విడుత నిదులు కేసిఆర్ ఆనాడే బాధితులకు 10లక్షలు వేసారని, కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని ఫ్రీజింగ్‌లో పెట్టిందని, వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేసి, దళిత కుటుంబాలను ఆదుకోవాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు.

**ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై.. పోలీసుల దాడిని తీవ్రంగా ఖండించిన కేటిఆర్, హరీష్‌రావులు...** తెలంగాణ రాష్ట్రంలో హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి అంటేనే.. సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డి భయం పట్టుకుందని, ఆయన ప్రభుత్వ తప్పిదాలను ఎప్పటికప్పుడు కౌశిక్‌రెడ్డి నిలదీస్తున్నందుకు సిఎం రేవంత్‌రెడ్డి కౌశిక్‌రెడ్డిపై కక్ష పెట్టుకున్నాడని, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావులు శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. దళితబంధు లబ్ధిదారులకు రెండోవ విడుత ఆర్థిక సహాయం అందించాలని, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దళిత సోదరులతో కలిసి, అంబేద్కర్ విగ్రహం నీడలో అడిగితే.. ఒక ఎమ్మెల్యే అని కూడా చూడకుండా, పోలీసులు విచక్షణ రహితంగా ఎమ్మెల్యేపై దాడి చేస్తారా.. ? అని వారు తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకు హుజురాబాద్ పోలీసులు ఓవర్‌యాక్షన్ చేస్తే.. రేపు మేము వచ్చాక.. తప్పకుండా మిత్తితో చెల్లిస్తామని కేటిఆర్, హరీష్‌రావులు హెచ్చరించారు. మీ అక్రమ అరెస్టులకు బయపడి, దాడులకు పాల్పడే ఇంత పిరికి ప్రభుత్వాన్ని ఎప్పుడు చూడలేదని వారు అన్నారు. ప్రజల కోసం, ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతున్న, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అంటే అధికార పార్టీ నేతలకు చెమటలు పడుతున్నాయని వారు అన్నారు. హుజురాబాద్‌లో కౌశిక్‌రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, కౌశిక్‌రెడ్డిపై దాడి చేసిన పోలీసులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, పోలీసులు అరెస్టు చేసిన బిఆర్ఎస్ నేతలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలో రోజు రోజుకు జరుగుతున్న రాజకీయ పరిణామాలు చివరకు ఏ దిశకు ప్రయాణిస్తాయో అని, నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.



# ఐఎంఎల్ డిపో పై షాడో పెత్తనం

మొదటి పేజీ తరువాయి...

అక్కడ సీసీ కెమెరాలు పనిచేయవు. కాదు కాదు పని చెయ్యకుండా చేశారు.. అక్కడ లిక్కర్ గోల్ మాల్, ముడుపులు వ్యవహారం ఎవరికి తెలియకూడ దనే ఉద్దేశ్యంతోనే అధికారులు వాటిని పనిచేయకుండా చేసినట్లు సమాచారం. ఐఎంఎల్ డిపో అధికారులు సిబ్బంది అవినీతిపై విచారణ జరిపి చర్యలు తీసుకునే అధికారు లు



కరువయ్యారు. ఇదంతా చూస్తుంటే ప్రతి ఐఎంఎల్ డిపో నుండి రాష్ట్ర స్థాయి అధికారులకు కూడా భారీగా ముడుపులు అందుతున్నాయనే విమర్శలు కూడా ఉన్నాయి. డిపోలో పనిచేసే సిబ్బంది సమాచారం ఇస్తేగాని, అక్కడ పనిచేసే డిఎం దగ్గర ఎటువంటి సమాచారం ఉండదు..ఇదంతా చూస్తుంటే డిపో ఎవరి కంట్రోల్ లో ఉందో అర్థం అవుతుంది... డిఎం పేరు చెప్పి కంట్రోల్ చేస్తున్న షాడో ను పట్టుకొని విచారణ జరిపిస్తే మాత్రమే నిజానిజాలు బయటకు వస్తాయి అనే వాదనలు లేకపోలేదు..ఇప్పటికైనా ప్రభుత్వం,ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి,ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక మాసం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిటకిటలాడాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి, తలనీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. కార్తీక మాసం



కావడంతో ఆలయం ముందు రావి చెట్టు వద్ద మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించారు. భక్తుల దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



# ప్రతి కుటుంబం వివరాలు తప్పనిసరి

**-సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..**
**-తంగళ్ళపల్లిలో సర్వే విధానం పరిశీలన..**

తంగళ్ళపల్లి,నవంబర్ 9, ప్రభాతవార్త..

సమగ్ర ఇంటింటి కుటుంబ (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల) సర్వేలో భాగంగా ప్రతి కుటుంబం వివరాలు తప్పనిసరిగా సేకరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా సమగ్ర ఇంటింటి కుటుంబ (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల) సర్వేలో శనివారం ప్రారంభం కాగా, తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్యుమరేటర్ బ్లాక్ పరిధిలోని 0060, 0061/తి/తి లో అధికా రులు, సిబ్బంది సర్వే చేస్తుం డగా, కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు.



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే మొదలు పెట్టామని తెలిపారు. ప్రభుత్వం అందించిన ప్రొఫార్మా ప్రకారం అన్ని కుటుంబాల వివరాలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వేకు వచ్చే వారికి ప్రతి కుటుంబం వారి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సమాచారం ప్రతి పథకానికి, భవిష్యత్తులో చేపట్టనున్న ప్రణాళికలకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు.సర్వే చేయనున్న గ్రామాలు, వార్డ్ ల సమాచారం స్థానికులకు ఇవ్వాలని ఆదేశించారు. ఇక్కడ ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, తహసిల్దార్ జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యాన్ని రవాణా చేస్తున్నవ్యక్తి పై కేసు నమోదు

**మంథని ఎస్సై డి రమేష్**

మంథనిరూరల్, ప్రభాతవార్త

అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యాన్ని రవాణా చేస్తున్నారని అందిన సమాచారం మేరకు పోలీస్ సివిల్ సప్లయర్ మంథని సమాచారం ఇచ్చి వారితో సంయుక్తంగా సిరిపురం గోదారి బ్రిడ్జి వద్ద గిళీ 08 నితీ 5174 గల వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో ప్రజా పంపిణీ బియ్యం 25 ప్లాస్టిక్ సంచులలోఎటువంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నాడు. అతని వివరాలు తెలుసుకోగా మోనుగుప్త తండ్రి సతీష్ గుప్తా అడ్డగుంటపల్లె గోదావరిఖనికి ,అక్రమంగా రవాణా చేస్తున్నారని తెలిపినాడు. అట్టి



వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తీసుకొచ్చి అతనిపై కేసు నమోదు చేయడం జరిగింది అని మంథని ఎస్సై డి రమేష్ తెలిపారు.

## సిరిసిల్లలో విషాదం...

**- అప్పుల బాధతో నేత దంపతుల బలవన్మరణం**

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 9, ప్రభాతవార్త ః






అప్పుల బాదతో నేత కుటుంబానికి చెందిన దంపతులు బలవన్మరణానికి పాల్పడిన ఘటన విషాదం నింపింది. జిల్లా కేంద్రమైన సిరిసిల్లలో పద్మనగర్‌కు చెందిన బైరి అమర్ (41) స్రవంతి (38) అనే నేత కార్మిక కుటుంబానికి చెందిన దంపతులు ఉరి వేసుకుని చనిపోయారు. శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇద్దరు ఉరి వేసుకుని మృత్యువాత పడ్డారు. అప్పులు అధికం కావడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు తెలిపారు. దంపతుల ఆత్మహత్య పట్టణంలో కలకలం రేపింది. మృతులకు లహరి, శ్రీవల్లి కూతుర్లు, దిక్షిత్నాత్ కుమా రుడు ఉన్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కులం పేరుతో దూషించినందుకు అట్రాసిటీ కేసు నమోదు

పెగడపల్లి, ప్రభాతవార్త

పెగడపల్లి సహకార సంఘం అధ్యక్షులు ఒరుగంటి రమణారావుపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిహెచ్. రవికిరణ్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం పెగడపల్లి గ్రామానికి చెందిన చాట్ల విజయభాస్కర్ శుక్రవారం మధ్యాహ్నం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద ఉన్నప్పుడు సహకార సంఘం చైర్మెన్ ఒరుగంటి రమణారావు పార్టీ ఆఫీస్ వద్దకు వచ్చి కాంగ్రెస్ పార్టీ నేతలతో గొడవపడి అప్పుడే ఉన్న విజయ భాస్కర్ కులం పేరుతో దూషించాడని చాట్ల విజయ భాస్కర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఒరుగంటి రమణారావుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో అయ్యప్ప భక్తుడు మృతి

- **శబరికి పాదయాత్రగా వెళ్తున్న క్రమంలో ఘటన**
- **గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు**
- **ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు నిర్ధారించిన వైద్యులు**
- **అయ్యప్ప భక్తుని మరణంతో వేములవాడలో విషాద ఛాయలు**

వేములవాడ, ప్రభాతవార్త.



శబరికి పాదయాత్రగా వెళ్లిన వేములవాడకు చెందిన ఓ అయ్యప్ప స్వామి భక్తుడు తిరిగి రాని లోకాలకు వెళ్లాడు. శబరికి పాదయాత్రగా వెళ్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన అయ్యప్ప భక్తుడు వంగపల్లి హరీష్ (28) మృతి చెందాడు. ఈ ఘటన శనివారం ఆంధ్రప్రదేశ్‌లోని పెనుగొండలో చోటు చేసుకుంది. వేములవాడ పట్టణానికి చెందిన వంగపల్లి హరీష్ శబరి మలకు పాదయాత్రగా అక్టోబర్ 15న ఇక్కడి నుంచి బయలు దేరి వెళ్లాడు. నవంబర్ 9న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పెనుగొండ రహదారిపై పాదయాత్రగా వెళ్తున్న అతన్ని వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తలకు తీవ్రమైన గాయాలు అయ్యాయి. దీన్ని గమనించిన స్థానికులు అతన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి తల్లి, తమ్ముడున్నారు. శబరికి పాదయాత్రగా వెళ్లిన హరీష్ తిరిగి నిర్జీవంగా రావడంతో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. పాదయాత్రగా వెళ్లిన అయ్యప్ప భక్తుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వేములవాడ పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అయ్యప్ప భక్తుని మృతి పట్ల అయ్యప్ప మాలాధారణ స్వాములు, అయ్యప్ప భక్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలో శనివారం రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం మండల కేంద్రంకు చెందిన సుద్దాల భూమయ్య ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా ప్రధాన రహదారిపై వెళ్తున్న పల్లె వెలుగు బస్సు ఫుట్ బోర్డ్ వద్ద ఢీకొనడంతో భూమయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ చాకచక్యంతో భూమయ్యకు ప్రాణ పాయం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. బాధితున్ని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో సిరిసిల్లలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ సీజ్

మంథనిరూరల్, ప్రభాతవార్త




విలోచవరం గోదావరి నది నుండి అక్రమంగా ఇసుకను సిద్దపల్లి గ్రామానికి తరలిస్తున్నారని సమాచారం మేరకు వెంటనే సిద్దపల్లి గ్రామానికి శుక్రవారం రాత్రి పోలీసులు వెళ్లగా ఎదురుగ ఒక ట్రాక్టర్ ఇసుకతో వస్తుండగా పోలీసులను చూసి ట్రాక్టర్ డ్రైవర్ అక్కడే అపి పారిపోయాడు అతని వివరాలు తెలుసుకోగా వేల్పుల అశోక్ అక్కేపల్లి గ్రామానికి చెందిన అని తెలిసింది ట్రాక్టర్ను సిజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం చేయడమైదాని మంథని ఎస్సై డి రమేష్ తెలిపారు. మంథని మండలంలో ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లయితే వారిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## వేములవాడకు చెందిన యువకుడు మృతి

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

ఆంధ్రప్రదేశ్ లోని పెనుగొండ వద్ద రోడ్డు ప్రమాదం లో వేములవాడ పట్టణానికి చెందిన అయ్యప్ప భక్తుడు వంగపల్లి హరీష్ (28) మృతి చెందాడు. గుర్తు తెలియని వాహనం వెనుక నుండి ఢీకొట్టడంతో హరీష్ అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా గత 24 రోజుల క్రితం అయ్యప్ప స్వామి దర్శనం కి పాదయాత్రగా వేములవాడ కి చెందిన 10 మంది వ్యక్తులు బయలుదేరి వెళ్ళారు.

## ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించిన నేత్రదాత కౌశల్య


ఓదెల ప్రభాత వార్త

ఓదెల గ్రామస్తులైన కొనిశెట్టి రమేష్ తల్లి కౌసల్య. అనారోగ్యంతో శనివారం మృతి చెందగా, తన నేత్రాలను ఇద్దరు అంధులకు దానం చేసి వారికి వెలుగులు ప్రసాదించి.. మరణంలో కూడా స్ఫూర్తిని చాటుకున్నారు కొనిశెట్టి కౌస ల్యకమాలాపూర్ మండలం దేశరాజ్ పల్లె ప్రాంతానికి చెందిన.కౌసల్యశనివారం మృతి చెందారు. ఆమె నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపును ప్రసాధించవచ్చని, మృతుని కుటుంబ సభ్యులకు వారి దగ్గరి మిత్రులు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మరియు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మేర్గు భీష్మాచారి అవగాహన కల్పించారు. దింతో స్పందించిన కుటుంబ సభ్యులు నేత్రదానంకు అంగీకరించగా, భీష్మాచారి ఆధ్వర్యంలో మృతురాలి నేత్రాలను సేకరించిన టెక్నీషియన్ నరేందర్ హైదరాబాద్ లోని ఐ ఇనిస్ట్యూట్ కు తరలించారు. ఇంటి పెద్దను కోల్పోయిన దుఃఖంలో కూడా ఆమెనేత్రాలను దానం చేసిన , కొడుకులు, కోడండ్లు రమేష్.రాజమణి..సురేష్. వాణి.అంజన్న.లావణ్య సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సీహెచ్. లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, జాతీయ కార్యదర్శి మేర్గు భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు మండల కార్యదర్శి మల్లేశం తదితరులు అభినందించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.

## ఓసీపీ। పీవోను సన్మానించిన మాజీ ఎంపీటీసీ

రామగిరిప్రభాతవార్త :

ఆర్జీ3, ఓసీపీ-1 పీవో గా జింగిటి రాజశేఖర్ పదవి బాధ్యతలు స్వీకరించారు.ఆయనను పన్నూరు తాజా మాజీ ఎంపిటిసి చిందం మహేష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభా కాంక్షలు తెలిపారు.సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముస్త్యాల శ్రీనివాస్,శ్రీధర్ వీణ తదితరులు ఉన్నారు.



# వరకట్న వేధింపులతో యువతి దారుణ హత్య

**-నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం రేవోజీపేట్ లో దారుణం**
**-బాత్ రూమ్ లో ఉరి వేసుకుందని నమ్మించే ప్రయత్నంలో భర్త, అత్త మామలు**
**-రేచపల్లిలో అలుముకున్న విచాధ ఛాయలు**







సారంగాపూర్ ప్రభాత వార్త :

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన "పోగుల రాజేశం" బిడ్డ పోగుల లత (చంద లత) (23సం.లు) వరకట్న వేధింపులతో దారుణ హత్యకు గురైంది. నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం రేవోజీపేట్ లో శుక్రవారం ఉదయం ఈ దారుణం జరిగింది. శనివారం నిర్మల్ డిఎస్పీ అల్లూరి గంగారెడ్డి విచారణ జరిపారు. మృతురాలి శవానికి గొంతు పిసికిన ఆనవాళ్లు, గాయాలు, చిత్ర హింసలతో గొంతు వద్ద, గదువ కింది భాగాన కమిలిపోయిన పలు గాయాలు, గావులు ఉన్నాయన్నారు. గొంతు నులిమి చంపినట్లు ఆనవాళ్లు, అనేక అనుమానాలు కూడా ఉన్నాయని మృతురాలి తల్లి పోగుల మల్లేశ్వరి ఆరోపిస్తోంది. తనకు కూడా బిడ్డ చనిపోయిన సమాచారాన్ని కూడా మృతురాలి అత్తమామలు, భర్త తెలుపక పోవడం వెనుక కుట్రలు దాగి ఉన్నాయని మల్లేశ్వరి ఆరోపించారు. చుట్టు ప్రక్క గ్రామాల వారి ద్వారా తన బిడ్డ చనిపోయిన సమాచారం అందిందని ఆమె పేర్కొన్నారు. వెంటనే వెళ్ళి చూసే సరికి తన బిడ్డ ను వాకిట్లో పడుకోబెట్టి ఉన్నారని, లత భర్త చంద నాగరాజు, మామ చంద వెంకటి లు అక్కడ లేకుండా పారిపోయారని తెలిపారు. తన బిడ్డ శవాన్ని పరిశీలించగా గొంతు నులిమి చంపినట్లు గాయాలు, కమిలి పోయిన గాయాలు ఉన్నాయన్నారు. శవం పూర్తిగా కట్టె చరుసుకు పోయిందన్నారు. మృతురాలి అత్త చంద సత్తవ్వ బాత్ రూం లో బట్టలు తలిగేసే ఆంగిలర్ కు చున్నీ తో ఉరి పెట్టుకుందని తెలుపగా అక్కడ మేము పరిశీలించగా బాత్ రూమ్ లో ఉరి పెట్టుకునే పరిస్థితి లేదన్నారు. బట్టలు తగ్గిలేసే ఆంగిలర్ లత ఎత్తికంటే తక్కువగా ఉంటుందన్నారు. తన బిడ్డ లత ఉరి పెట్టుకొని చనిపోయే అంతా పిరికి కాదని తెలిపారు. పెండ్లి జరిగిన ఆరు నెలల తర్వాత నుండి అదనపు కట్నం కావాలని తన బిడ్డను అనేక మార్లు చిత్ర హింసలు పెట్టిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. గతంలో పలు సార్లు పంచాయతీలు కూడా జరిగాయన్నారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ లో చేసిన పిర్యాదు మేరకు 2022 సెప్టెంబర్ 2న ఇంకోసారి లతను అదనపు వరకట్నం గురించి వేదించమని పలువురు పెద్దల సమక్షంలో లత భర్త నాగరాజు, మామ వేంకటి లు సంతకాలు చేసి పాబంది నామ పత్రం కూడా రాసి ఇచ్చారని తెలిపింది. లత మృతి చెందిన సంఘటనపై రేవోజీపేట, రేచపల్లి రెండు గ్రామాల ప్రజలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతురాలి భర్త చంద నాగరాజు, అత్త చంద సత్తవ్వ, మామ చంద వెంకటి లు ప్రజలను, పోలీసులను నమ్మించేందుకు బాత్ రూమ్ లో లత ఉరి వేసుకొని చనిపోయిందని కట్టు కథలు అల్లినట్లు రేవోజీపేట గ్రామస్తులు వాపోయారు. రేవోజీపేట గ్రామస్తులు సైతం లత హత్య పట్ల అనుమానాలతో పాటు పలు ఆసక్తికర విషయాలు వెలిబుచ్చారు. అదే కోణంలో అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. రేచపల్లికి చెందిన పోగుల రాజేశం మల్లీశ్వరి ల కూతురు లతను నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం రేవోజీపేట్ గ్రామానికి చెందిన చంద నాగరాజు కు ఇచ్చి 2021 ఆగస్టు 21 న పెండ్లి చేశారు. పెండ్లి సమయంలో ఐదు లక్షల రూపాయల నగదు కట్నం, బంగారం, వెండి ఆభరణాలు, లాంఛనాల ప్రకారం ఇతర సామాగ్రి కూడా ఇచ్చామని మృతురాలి తల్లి మల్లీశ్వరి తెలిపారు. ఛత్తీస్ ఘడ్ లోని జగ్దల్ పూర్ జైల్ లో ఖైదీ గా ఉన్న మృతురాలి తండ్రి పోగుల రాజేశం ప్రస్తుతం తప్పుడు ఉపా చట్టం కేసుతో ఛత్తీస్ ఘడ్ లోని జగ్దల్ పూర్ జైల్ లో అక్రమంగా నిర్బంధంలో ఉన్నాడని ఆయన భార్య, మృతురాలి తల్లి పోగుల మల్లీశ్వరి ఆరోపిస్తోంది. రాజేశం లేనిది చూసి అవకాశంగా తీసుకొని లతను ఆమె భర్త నాగరాజు, అత్త సత్తవ్వ, మామ వెంకటి లు కలిసి హత్య చేశారని పోగుల మల్లీశ్వరి ఆరోపించారు. బాత్ రూం లో ఉరి పెట్టుకుందని అబద్దాలతో కట్టుకథలు చెబుతున్నారని పేర్కొంది. తన బిడ్డ ఖచ్చితంగా హత్య కే గురి అయ్యిందని, ఇది ఆత్మ హత్య కాదని, పలు అనుమానాలతో దస్తురాబాద్ పోలీసులకు పిర్యాదు చేశారు. ఆమె పిర్యాదు మేరకు నిర్మల్ జిల్లా దస్తురాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శుక్రవారం రాత్రి ఖానాపూర్ లో శవాన్ని పోస్ట్ మార్టం చేసి రేచపల్లికి తరలించగా శవాన్ని దహనం చేయకుండా అపినారు. ఆమె మృతి పట్ల సరైన న్యాయ విచారణ జరుపాలని డిమాండ్ చేశారు. మృతురాలికి ఏడాదిన్నర కొడుకు ఉన్నాడని నిర్మల్ పోలీస్ ఉన్నతాధికారులను కలిసి శనివారం విజ్ఞప్తులు చేశారు. లత హత్యతో రేచపల్లిలో విషాద ఛాయలు నెలకొన్నాయి. జగ్దల్ పూర్ జైల్ లో ఉన్న పోగుల రాజేశం ను వెంటనే విడుదల చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కుటుంబ సభ్యులు, హక్కుల సంఘాలు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

# మంచినీటిపై ప్రజల అవస్థలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలో గత నాలుగు రోజుల నుండి భగీరథ మంచినీరు సరఫరా లేక కోరుట్ల ప్రజలు అవస్థలు పడుతున్నారని మున్సిపల్ కౌన్సిలర్ మాడవేని నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి సరఫరాలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా మున్సి పాలిటీ నుండి ఎటువంటి సహాయ సహకారాలు లేకపోవడం సరికాదన్నారు. లక్షకు పైగా జనాభా ఉన్న పట్టణంలో నీరు లేని టైంలో మున్సిపాలిటీ నుండి ట్యాంకర్లతో అందించడం కష్టంగా మారిందని, మున్సిపాలిటీలో ఒక్క ట్యాంక్ ఉండడం శోచనీయమన్నారు. మంచినీటి సరఫరా విషయంలో ఎమె ్మల్యే, మున్సిపల్ చైర్మెన్, అధికారులు చొరవ చూపి ప్రజలకు కష్టం కలుగకుండా చూసుకోవాలని కోరారు.

# రైతులంతా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

**-ఎఎంసి చైర్మన్ గుండాటి గోపికజితేంధర్‌రెడ్డి**

ఎండపల్లి, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని రైతులంతా తమ ధాన్యాన్ని ప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని వెల్గటూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక-జితేంధర్‌రెడ్డి సూచించారు. శనివారం ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్ ఆదేశాల మేరకు ఎండపల్లి మండలంలోని పాతగూడూర్, గొడిసెలపేట, పైడిపల్లి, పడకల్, అంబారిపేట, గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎఎంసి చైర్మన్ గుండాటి గోపిక జితేంధర్‌రెడ్డి స్థానిక నాయకులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారీ వ్యాపారుల చేత మోసపోకుండా, మద్దతు ధరతో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి, ప్రభుత్వం అందజేసే సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్ పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి, గోలి రత్నాకర్, ఎఎంసి వైస్ చైర్మన్ అనుమాల తిరుపతి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శైలేంధర్‌రెడ్డి, ఎఎంసి డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 108ఆలయ ప్రదక్షణలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మాస తిరునక్షత్రం సందర్భంగా 108ఆలయ ప్రదక్షణలు జరిగాయి. ఆలయంలో ప్రదిక్షణలు ఉదయం 4.30గంటల నుండి రాత్రి 10.30గంటల వరకు నిర్వహించారు. ఆలయ ప్రదక్షణల్లో భక్తులు, మహిళలు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీలక్ష్మీ నరసింహ అంధ కళాకారుల మంచిర్యాల బృందంచే సంగీత విభావరి జరిగింది. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, ఈఓ ఎం.విక్రమ్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ పి.నర్సయ్య, మాజీ చైర్మెన్ పుప్పాల ప్రభాకర్, జక్కుల ప్రసాద్, భక్తులు యతిరాజం నర్సయ్య, కోటగిరి నరేష్, వెంకటేశ్వర భజన మండలి సభ్యులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అండర్-17ఖోఖోలో రాష్ట్ర స్థాయికి ఎంపిక

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ విద్యార్థులు ఎస్‌జీఎఫ్ అండర్-17



ఖోఖో విభాగంలో రాష్ట్ర స్థాయి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్ తెలిపారు. అక్టోబర్ 6న సుల్తానాబాద్‌లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ -17 బాలురు ఖోఖో విభాగంలో జరిగిన పోటీలో విజయం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఎంపికైన విద్యార్థులు గుండేటి ధనుష్, గంద్ర నరహరిలను ప్రబంధకారినిలు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర స్థాయిలో కూడా ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరుపున విజయం సాధించాలని కోరుకుంటున్నామన్నారు. ఆటలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించడం పట్ల ఉద్యోగ అవకాశాలు కూడా భవిష్యత్‌లు మెరుగుపర్చుకోవచ్చన్నారు. ఈ క్యాక్రమంలో ప్రబంధకారిని క మిటీ ప్రధాన కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, ప్రధానాచార్యులు గోపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతక్క పార్థివదేహానికి ఘన నివాళి

కోరుట్ల, ప్రభాతవార్త



మెట్‌పల్లి మాజీ ఎమె ్మల్యే కొమొరెడ్డి జ్యోతక్క శుక్రవారం బెంగళూర్‌లోని నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో గుండె సంబంధిత వ్యాధి చికిత్స పొందుతూ మృతి చెందింది. శనివారం ఆమె మృతదేహం బెంగళూర్ నుండి హైదరాబాద్ బేగంపేట్ విమనాశ్రయానికి విమానంలో తీసుకువచ్చారు. అక్కడి నుండి తన స్వగ్రామమైన మెట్‌పల్లికి తరలించే క్రమంలో బేగంపేట్ విమానాశ్రయంలో కొమొరెడ్డి జ్యోతక్క కుమారుడు కొమొరెడ్డి కరంచంద్‌ను పరామర్శించి, జ్యోతక్క పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## అడిషనల్ కలెక్టర్ లత

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామాలలో శనివారం రోజున పొలాస తక్కళ్లపల్లి,కల్లెడ ఐకెపి ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ లత ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్మి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రైతులు వరిధాన్యాన్ని ఆరబెట్టాలని తడిలేకుండా చూసుకోవాలని అన్నారు.వరిధాన్యం కొనుగోళ్లకు సంబంధించి వేగవంతం చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని ఎప్పటిక ప్పుడు ఆయా అధికారులతో సమన్వయం చేస్తూ వేగంగా ధాన్యం సేకరించడం జరుగుతుం దని అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత అన్నారు.ఆమె వెంట డిటిసిఎల్ వరప్రసాద్ ఎఫ్ఐ రాజేంద్రప్రసాద్ ఎపిఎం



వి.గంగాధర్ సిసి శ్రీనివాస్ మార్కెటింగ్ కేంద్రాల సిబ్బంది నిర్వహకులు ఉన్నారు.

## శ్రీమడేలేశ్వర ఆలయంలో గోవుకు కపిలవర్ణ దూడ జననం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల బావి వద్ద గల శ్రీమడేలేశ్వర స్వామి ఆలయంలో శనివారం మద్యాహ్నం ఒంటిగంటకు గోవు కపిల వర్ణం కలిగిన పెయ్య దూడకు జన్మనిచ్చింది.కాగా భక్తులు విశేష సంఖ్యలో ఆలయానికి చేరుకొని గోవు లేగకు జన్మనిచ్చే సమయంలో ప్రదక్షిణాలు చేశారు.ఒక పవిత్రమైనటువంటి గోపాష్టమి అంతేకాకుండా కార్తీకమాసం శ్రవణా నక్షత్రం వారంతో సంబంధం లేకుండా సోమవారంగా పిలుస్తారని భక్తుల విశ్వాసం.ఈ సందర్భంలో భక్తులు ఆలయానికి చేరుకొని గోమాత కపిల వర్ణం కలిగిన పెయ్యదూడకు జన్మనిస్తున్న సమయంలో ఆ ఘట్టాన్ని తిలకించి నేత్రానంద భరితులయ్యారు.గోవు దూడకు జన్మనిచ్చే సమయంలో గో ప్రదక్షిణ చేస్తే భూప్రదక్షిణం,సర్వదేవతలకు ప్రదక్షిణం చేసినట్లుగా అవుతుందని పురాణాలు తెలుపు తున్నాయని ప్రదక్షిణ చేసిన వారికి,చూసిన వారికి గోమాత ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆలయ ప్రధాన అర్చకులు సిరిసిల్ల,పార్థసారథి శర్మ,మధుసూదన్ శర్మలు ఆశీస్సులు అందజేశారు.భక్తులు గోమాతకు జై అంటూ నినాదాలు చేశారు.

## ఎంఈవోలకు కూడా ప్రభుత్వ వాహనం కేటాయించాలి

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని పలు పాఠశాలల్లో స్టేట్ టీచర్స్ యూనియన్ ఆద్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. బీర్‌పూర్,నరసింహులపల్లి పాఠశాలలో పర్యటించి ఉపాధ్యాయులను కలిసారు.ఈ కార్యక్రమంలో భాగంగా బీర్‌పూర్ మండల విద్యాధికారి శిరూప నాగభూషణంను సన్మానించే అభినందనలు తెలిపారు. మండల విద్యాధికారిగా అటు పర్యవేక్షణ బాధ్యతలు,నోడల్ ఆఫీసర్‌గా,గ్రామ స్పెషల్ ఆఫీసర్‌గా విధులు వంటి అనేక బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎంఈవోలకు కూడా ప్రభుత్వ వాహన సౌకర్యం కల్పించాలని ఎస్టీయు జిల్లాఅధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్,బైరం హరికిరణ్ మాట్లాడుతూ ఎంపిడివోలకు,తహశీల్దార్లకు ప్రభుత్వ వాహన సౌకర్యం ఇతర అలెవెన్స్‌లు చెల్లుస్తున్నట్లే ఎంఈవోలకు కూడా అలాంటి సౌకర్యం కల్పించాలని కోరారు.ఒకటి జూలై 2023 నుండి రావాల్సిన పిఆర్సీ వెంటనే ప్రకటించాలని,పిఆర్‌సి ప్రకటన ఆలస్యం చేయడం అన్యాయం అని అన్నారు.ప్రాథమిక పాఠశాలలో బోదిస్తున్న ఎస్జీటీలకు సైతం ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఎలు వెంటనే మంజూరు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు పేరి మంజునాత్,గుండెల నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రులు

ధర్మపురి,ప్రభాతవార్త :

కొద్దిరోజుల క్రితం దేవస్థానం మాజీ చైర్మన్ జువ్వాడి సూర్యారావు మరణించగా మృతుడి కుటుంబ సభ్యులను మాజీ మంత్రులు జి.రాజేశంగౌడ్,మోత్కుపల్లి నర్సింహులు వేరువేరుగా శనివారం పరామర్శించారు.సూర్యారావు భార్యతో పాటు కూతురు హైకోర్టు న్యాయమూర్తి శ్రీదేవిని పరామర్శించి సంతాపం ప్రకటించారు.



## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండల జైన వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జైన,మగ్గిడి,ఆరెపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చిలుముల లావణ్య శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తాము పండించిన వరిధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2320,సాధారణ వరి దాన్యానికి రూ.2300 మద్దతు ధర ఉంటుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సొల్ల నరేష్,మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నర్సింహులు,సహకార సంఘం డైరెక్టర్లు కళ్లెపు లక్ష్మి,సముద్రాల సత్తయ్య,కాంగ్రెస్‌పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీనివాసాంజనేయ భవాని శంకర్ దేవాలయంలో పోటెత్తిన భక్తులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మార్కెట్ సమీపంలో ఉన్న శ్రీ శ్రీనివాస ఆంజనేయ భవాని శంకర్ దేవాలయంలో శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.కలియుగ దైవమైనటువంటి వెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం సందర్భంగా భక్తులు దేవాలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి పూజలు నిర్వహించి కార్తీక దీపాలు దేవాలయంలో ఉసిసేటు వద్ద వెలిగించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వడ్డీ వ్యాపారులపై పోలీసుల దాడులు

చందుర్తి నవంబర్ 9 ప్రభాత వార్త

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో వడ్డీ వ్యాపారులపై శనివారం పోలీసులు దాడులు నిర్వహించారు, చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పక్క సమాచారం మేరకు దాడులు నిర్వహించి గ్రామంలో అధిక వడ్డీకి డబ్బులు ఇస్తున్న లచ్చయ్య ఇంటిపైన దాడి చేసి వడ్డీ వ్యాపారానికి సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో అధిక వడ్డీ వ్యాపారులపై దాడులు నిర్వహిస్తుండగా ఇందులో భాగంగా చందుర్తి మండలం ఎన్గల్ దాడులు నిర్వహించి వడ్డీ వ్యాపారం చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు, ఈ దాడుల్లో ఏఎస్ఐ బాపు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## జిల్లా న్యాయసేవా విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహణ

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం కండ్లపల్లిలో న్యాయసేవా అధికార సంస్థ ఆద్వర్యంలో తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంకు జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి కె.ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.వివిధ చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ముఖ్యంగా ప్రతి విద్యార్థి అవసరం ఉన్న చట్టాలపై కనీస అవగాహన పెంపొందించుకోవాలని అప్పుడే భవిష్యత్తులో ఒక బాద్యత గల వ్యక్తులుగా సమాజానికి ఉపయోగపడుతారని వివరించారు.పాఠశాల ప్రిన్సిపల్ శారదదేవి విద్యార్థులకు చట్టాలపై కనీస అవగాహన అవసరం అని మా విద్యార్థులకు అవగాహన కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కె.చంద్రమోహన్,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి.లక్ష్మరెడ్డి,ప్రెసిడెంట్ ఆఫ్ బార్ అసోసియేషన్ జగిత్యాల సిహెచ్ అనురాధ,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ నగేష్,పాఠశాల సిబ్బంది విద్యార్థులు డిఎల్ఎస్ఎ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కుప్పలను పరిశీలించిన రెవెన్యూ అగ్రికల్చర్ అధికారులు

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని కమ్మునూర్,తాళ్ల ధర్మారం వడ్ల సెంటర్‌లు మండల తహశీల్దార్ ముంతాజుద్దీన్‌తో కలిసి క్లస్టర్ ఏఈవో అయ్యోరి వినోద్ సెంటర్ల లోని ధాన్యం కుప్పల నాణ్యత ప్రమాణాలు పరిశీలించారు.అనంతరం తహశీల్దార్ రైతులతో మాట్లాడుతూ రైతులకు నాణ్యత ప్రమాణాల గురించి,సన్నవడ్లకు బోనస్ గురించి వివరించి,రైతులు అందరూ వడ్లను తూర్పార పట్టాలని సరైన నాణ్యత పద్ధతులు పాటించాలని తెలుపడం జరిగింది.ధాన్యం కుప్పల రక్షణలో వడ్ల బీట్ల స్థలాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సొసైటీ ద్వారా తగిన ఏర్పాట్లు చేయాలని సహకార సంఘ సభ్యులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్,గిరిదవార్ శ్రీనివాస్,సొసైటీ సిఈవో రాజేంధర్,ఎఎంసి సొసైటీ డైరెక్టర్‌లు గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోపాష్టమి ఉత్సవ వేడుకలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని ఇస్రాజ్‌పల్లి,మల్లన్నపేట,ఆంజనేయ స్వామి ఆలయాల ఆవరణలో గోపాష్టమి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలలో బిజెపి,భజరంగ్‌దళ్ నాయకులు,మహిళలు పాల్గొన్నారు.గోవులను పూలతో అలంకరించి పసుపు,కుంకుమలతో పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో గోమాతకు విశిష్ట స్థానముందని గోవు పూజ చేసేవారికి ఎప్పుడూ దు:ఖం ఎదురుకాదని అనారోగ్యం బారినపడకుండా ఉంటారని పూర్వకాలంలో గోపంచతం (గోమూత్రం)ప్రతి ఒక్కరూ సేవించేవారని ప్రతి ఇంటిలో గోవును పెంచుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. త్రికుటాలయం పూజారి బాలసాని లక్ష్మణ్,మాదవి,మహిళలు,సాన మంగ,సుజాతలక్ష్మి,బిజెపి నాయకులు బత్తుల శ్రీనివాస్,సాన రవీంధర్,రమేష్,భజరంగ్‌దళ్ మండల కన్వీనర్ ఎనగందుల రమేష్,ఇతరులు సైండ్ల రాజిరెడ్డి,సత్యం,శ్రీనివాస్, స్వామి సిల్వేరి తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జి నాగేశ్వరరావు

మెటుపల్లి, ప్రభాతవార్త:

సమాజంలో జీవించే ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన కలిగి ఉండడం వల్ల ప్రతి మనిషి జీవితానికి మేలు జరుగుతుందని మెటుపల్లి సీనియర్ సివిల్ కోర్టుజడ్జి, మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ డి .నాగేశ్వరరావు పేర్కొన్నారు. మెటుపల్లి పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం నిర్వహించిన జాతీయ లీగల్ సర్వీసెస్ దినోత్సవం , న్యాయ విజ్ఞాన సదస్సు కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశలో చట్టాలపై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో సమాజానికి మెరుగైన సేవలు అందించవచ్చునని , నేడు దేశంలో ప్రతి వ్యక్తి స్వేచ్ఛగాజీవిస్తున్నాడు అంటే ఎన్నో చట్టాలు వారికి అండగా ఉన్నాయన్న విషయం తెలుసుకోవాలని, మైనర్ విద్యార్థులు మోటార్ సైకిల్ నడపవద్దు అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు మాదకద్రవ్యాలు ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, సమాజంలో ఉత్తమమైన వ్యక్తులుగా ఎదగాలని, భవిష్యత్తులో చట్టాలపై అవగాహన పెంపొందించుకొని ఉన్నతమైన విద్యను అభ్యసించి సమాజంలో ఆదర్శ పౌరులుగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల




ప్రిన్సిపాల్ కే తిరుపతి,బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి ,కార్యదర్శి టి వేణుగోపాల్, సీనియర్ న్యాయవాదులు వెంకట నర్సయ్య, ఆనంద్ గౌడ్, వడ్డేపల్లి శ్రీనివాస్, గడ్డం శంకర్ రెడ్డి, ఒజ్జల శ్రీనివాస్, నల్ల రాజేందర్, శేఖర్,నర్సయ్య, రాజేశ్వర్ గౌడ్, సురక్ష, తదితరులు పాల్గొన్నారు

# చిగురుమామిడి సర్కారు దవాఖాలో డాక్టర్ లేదు

## -రోజంతా ఇబ్బందులు పడిన వివిధ గ్రామాల ప్రజలు





చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల సర్కారు దవాఖానలో శనివారం నాడు రోజంతా డ్యూటీ డాక్టర్ లేకపోవడంతో ఇబ్బందులు పడిన వివిధ గ్రామాల ప్రజలు ప్రభాతవార్తతో తెలుపుతూ ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ ఆఫీసర్ లేకపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనం ఇచ్చాయి. వివిధ ఆరోగ్య సమస్యలతో దవాఖానకు పలు గ్రామాలకు చెందిన 47 మంది చికిత్స, ఓపీ, రక్తపరీక్షల నిమిత్తం వస్తే డాక్టర్ లేకపోవడం, ల్యాబ్ టెక్నిషియన్ లేకపోవడంతో ఖంగు తిన్నారు. చేసేది ఏమి లేకపోవడంతో కేవలం సిబ్బంది, ఏఎన్ఎంలు మాత్రమే చికిత్స, మందులు మాత్రమే ఇచ్చారని వారు ఆరోపిస్తున్నారు. ఇక కస్తుర్బా గాంధీ బాలికల పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుచున్న ఓ విద్యార్థి తీవ్ర కడుపు నొప్పితో బాధ పడుతూ చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. కానీ డ్యూటీ డాక్టర్ లేకపోవడంతో వైద్య సిబ్బంది మందులు ఇచ్చారు. ఇలా డ్యూటీ డాక్టర్ లేకపోవడం, ల్యాబ్ టెక్నిషియన్ లేకపోవడంపై హాస్పిటల్‌కు వచ్చిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేకొండ గ్రామస్థులు ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు భార్య, భర్త, కుమారుడు జ్వరంతో బాధ పడుతూ రక్తపరీక్ష, మందుల కోసం హాస్పిటల్‌కు రాగా డాక్టర్, ల్యాబ్ టెక్నిషియన్ లేడనే సమాధానంతో వారు అసహనం వ్యక్తం చేశారు. మరో కొంత మంది డాక్టర్ లేడని తెలిసి వెనుదిరిగి పోయారు. చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్లక్ష్యం తాండవిస్తుంది అనటానికి ఎన్నో సంఘటనలు ఉదాహరణగా ఉన్నాయి. మొన్నటికి మొన్న విధుల్లో నిర్లక్ష్యం చేసిన మెడికల్ ఆఫీసర్‌ను బదిలీ చేసిన విషయం తెలిసిందే. గత అక్టోబర్, నవంబర్ నెలలో రెండు మార్లు హాస్పిటల్‌ను కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. అయినప్పటికి ఎవరు కూడా డ్యూటీ సక్రమంగా చేయడం లేదని మార్పు సైతం రావడం లేదని. ఇలా నిర్లక్ష్యం వహిస్తే పేదోడికి రోగం, నొప్పి వస్తే చికిత్స ఎక్కడ లభిస్తుంది ? సామాన్యులకు ప్రభుత్వ ఉచిత ఆరోగ్య చికిత్స అందని ద్రాక్షేనా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. శనివారం రోజున డ్యూటీలో లేని డాక్టర్‌పై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తున్న మండల మెడికల్ ఆఫీసర్లపై కూడా నిఘా పెట్టాలని, అదుపు తప్పుతున్న హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్‌ను గాడిలో పెట్టాలని, వైద్య సేవల్ని నిరంతరం సామాన్యులకు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.

# కన్నుల పండుగగా... ఆదివరహస్వామి కళ్యాణం..

రామగిరి ప్రభాతవార్త



కమాన్పూర్ మండలంలోని స్వయంభూగా వెలిసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆది వరహాస్వామి క్షేత్రంలో శనివారం స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలు వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్తీక మాసంలో స్వామివారి శ్రావణ నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వామివారి క్షేత్రంలోని కళ్యాణ మండపంలో ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి స్వామి వారితో శ్రీదేవి భూదేవి లతో కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు నిర్వహించారు. స్వామి వారి కల్యాణ మహోత్సవం వేడుకకు అధిక సంఖ్యలో భక్తజనులు హాజరయ్యారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదులను అందజేశారు. అలాగే స్వామివారి కల్యాణోత్సవం సందర్భంగా దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఇంటింటి సర్వేకు అందరు సహకరించాలి

## - మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపల్‌లో నిర్వహించే ఇంటింటి సర్వేకు పట్టణంలోని ప్రతి ఒక్కరు సహకరించాలని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి అన్నారు. శనివారం మంథని పట్టణంలోని 13వ వార్డులో ఇంటంటి సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని సర్వేకోసం ఇంటిలోకి వచ్చే ఎన్యుమరేటర్లకు వాస్తవ వివరాలతో కూడిన సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ఇండ్లలను సందర్శించి ఏలాంటి తప్పిదాలు లేకుండా పకడ్బందీగా పక్కాగా సర్వే చేయాలన్నారు.



# మెట్‌పల్లి వార్త

ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

# రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలో కాంస్య పతకం కైవసం

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన కముటం గోపాల్ - పద్మ దంపతుల కుమార్తె చిన్నారి జిగీష సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గల శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో 8వ తరగతి చదువుతుంది. ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి సెలెక్షన్ లో భాగంగా కరీంనగర్, సిరిసిల్ల జిల్లా కేంద్రాలలో నిర్వహించిన పోటీలలో సిరిసిల్ల పట్టణానికి చెందిన రైజింగ్ ఫిట్ నెస్, స్పోర్ట్స్ అకాడమీ పక్షాన కముటం జిగీష పాల్గొని రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ (బాలికలు) విభాగంలో ఎంపికై ఈనెల 6న ఆసిఫాబాద్ లో 38వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ (బాలికలు) హ్యాండ్ బాల్ పోటీలో జిగీష పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కాంస్య పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ కార్యదర్శి సామాల పవన్ కుమార్, జిగీష కు కాంస్య పతకం అందించి చిన్నారి జిగీష క్రీడల్లో రాణిస్తూ ఎందరో విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిందని, ఇదే స్ఫూర్తితో క్రీడా రంగంలో మరిన్ని ఉత్తమ పతకాలు సాధించి దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో బూరుగుపల్లి గ్రామస్థులు చిన్నారి జిగీష కాంస్య పతకం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

# తెలంగాణ మైనార్టీ కమీషన్ చైర్మన్ జనాబ్ తారిఖ్ అన్సారీతో సమావేశమైన అదనపు కలెక్టర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ మైనార్టీ కమీషన్ చైర్మన్ జనాబ్ తారిఖ్ అన్సారీ ప్రత్యేక పర్యటనలో భాగంగా శనివారం జగిత్యాల విచ్చేశారు.ఆయనకు అదికారికంగా ఆర్ అండ్ బి అతిథి గృహంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత,ఆర్డీవో మధుసూదన్,మైనార్టీ వెల్ఫేర్ అధికారి అదనపు డిఎస్‌పి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం కమీషన్‌చైర్మన్ వివిద అంశాలు,సమస్యలపై అధికారులతో చర్చించారు.శాంతి భద్రతలు,వక్ఫ్ భూములపై అనాధికార ఆక్రమణలు,మైనార్టీ విద్యా దినోత్సవం,ముస్లిం సమస్యలపై చర్చ జరిగింది.అదనపు కలెక్టర్ బిఎస్ లతకు ఫ్యామిలీ కంప్రీహెన్సివ్ సర్వేలో భాగంగా ఉర్దూ భాష తెలుసుకున్న అధికారులను ముస్లిం నివాసాలలో తగిన విధంగా సమగ్ర సమాచార నమోదు చేయడానికి సూచించారు.

# కల్లెడ సబ్‌స్టేషన్‌లో నూతన ఫీడర్ బ్రేకర్ ప్రారంభం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామం కల్లెడ సబ్‌స్టేషన్‌లో కల్లెడ రూరల్ సోమనపల్లి సంగంపల్లి హబ్సిపూర్ గ్రామాలకు కలిపి ఒకటే ఫీడర్ బ్రేకర్ ఉండేది కొత్త ఫీడర్ బ్రేకర్ వేయడం వలన కల్లెడ రూరల్ సోమనపల్లి గ్రామాలకు విద్యుత్ అంతరాయం చాలా వరకు తగ్గనున్నది.ఈ ఫీడర్ బ్రేకర్‌ని ఏ.రాజిరెడ్డి డివిజన్ ఇంజనీర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి బి.జవహర్ నాయక్,ఎడిఈ బి.సుందర్‌నాయక్ ఎఈ,విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

# పోలీస్ సిబ్బంది ఆరోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యత

## - ప్రజలకు మంచి సేవలందించాలంటే ఆరోగ్యందే కీలకపాత్ర - రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 09, ప్రభాతవార్త ః





పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యమే తమ ప్రథమ ప్రాధాన్యతని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. పోలీసుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వారి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవతో పోలీస్ అధికారులు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు శనివారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ ఉచిత వైద్య శిభిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంబించారు. పోలీస్ సిబ్బందితో పాటు ఎస్పీ కూడ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో అధికారులకు,సిబ్బందికి వారి కుటుంబ సబ్యులకు సిబిపి, ఆర్‌బిఎస్,ఆర్‌ఎఫ్‌టి, ఎల్‌ఎఫ్‌టి లిక్విడ్ ప్రోఫైల్, బిఎంఐ, ఈసిజి, 2 డి కో ,కంటి పరీక్షలు ఆర్థోపెడిక్, జనరల్ పిజిషియన్, జనరల్ సర్జన్, న్యూరో ,ఆప్తమలజీ నిపుణులతో పరీక్షలు నిర్వహించడంతో పాటు, సిబ్బందికి వైద్యులు తగు సూచనలు, సలహాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ....నిత్యం ప్రజలకు అందు బాటులో ఉండి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, అప్పుడే విధులు సమర్థంగా నిర్వహిం చగలరన్నారు. పోలీస్ అదికారులు, సిబ్బంది ఆరోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యత అని పోలీసులు రాత్రింబవళ్ల పని చేయడంతో పాటు ప్రతిరోజు ఎన్నో ఆటంకాలు ఎదుర్కొంటూ అధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, సిబ్బందికి మద్దతుగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు లు, యోగ, క్రీడలాంటి కార్యక్రమాలు నిరహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యమే గొప్ప సంపద అని,ప్రజలకు నిష్కళంకమైన సేవలను అందించడంలో ప్రతి పోలీసు జీవితంలో ఆరోగ్యం ఎలా కీలక పాత్ర పోషిస్తుందో కూడా వివరించారు. పోలీసులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, వైద్యుల సలహాలను పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగ వంటివి మన దినచర్యలో భాగం చేసుకోవాలని. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని అన్నారు. పిలువగానే వచ్చి అధికారులకు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించిన కోణార్క్ మల్టీ స్పెషాలిటీ హస్పిట్, ఎల్‌వి ప్రసాద్, అశ్విని హాస్పిటల్, తారక రామ హాస్పిటల్, కృష్ణ న్యూరో హాస్పిటల్, వైద్యులకు,యాజమాన్యానికి ప్రత్యేక ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఆర్.ఐ లు యాదగిరి, రమేష్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు,సిబ్బంది ,కుటుంబ సభ్యులు,హాస్పిటల్ సిబ్బంది, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అద్యక్షులు కొత్తపెల్లి శ్రీనివాస్, దొంతుల రమేష్, కౌన్సిలర్ చిన్నా తదితరులు పాల్గొన్నారు.




## రామన్న పల్లెలో సమగ్ర ఇంటింటి సర్వే

తంగళ్ళపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త :



తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో సమగ్ర ఇంటింటి (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల) సర్వే ప్రక్రియ ప్రారంభమైంది.గ్రామంలో అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలు రాసుకున్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజనర్సయ్య,కార్యదర్శి స్రవంతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్, ఉపాధ్యాయులు ప్రవీణ్ ,ఆశ వర్కర్ గడ్డం లత,కాంగ్రెస్ పార్టీ నాయకులు కావటి మల్లేశం, మందాటి అనిల్ యాదవ్, తక్కల వేగం,బాపురెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 09, ప్రభాతవార్త ః



సమగ్ర ఇంటింటి కుటుంబ ( సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల) సర్వే నిర్వహణపై శనివారం ఉదయం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, సిఎస్ శాంతి కుమారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సమీకృత జిల్లా కార్యాలయం (కలెక్టరేట్) వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస చారిపాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా సీఎంఆర్ ఇవ్వాలి

### - అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

సిరిసిల్ల టౌన్ ప్రభాత వా ర్త



నిర్ణీత గడువులోగా సీఎంఆర్ అందజేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ రైస్ మిల్లర్లకు ఆదేశించారు. జిల్లా సమీ కృత కార్యాలయాల సము దాయంలో రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ శనివారం సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 202324 ఖరీఫ్ సీజన్ సీఎంఆర్ ఈ నెల 30 వ తేదీలోగా అందజేయాలని అన్నారు. మళ్ళీ గడువు పొడగించమని స్పష్టం చేశారు. జిల్లా లోని 37 మంది రైస్ మిల్లర్లు పెండింగ్లో ఉన్న సీఎంఆర్ ఇవ్వాలని ఆదేశించారు. గడువులోగా ఇవ్వని రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు సీఎంఆర్ ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా కుటుంబ సమగ్ర సర్వే

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటా కుటుంబ సమగ్ర సర్వే శనివారము గంభీరావుపేట మండలంలో ప్రారంభ మైంది. మండల కేంద్రంలోని పలు వార్డులతో పాటు మండలంలోని సముద్ర లింగాపూర్ తదితర గ్రామాలలో ఎన్యుమరేటర్, సూపర్వైజర్స్ ఇంటింటా సర్వే నిర్వహించారు. ప్రతి ఇంటిలోని కుటుంబ సభ్యుల సమగ్ర వివరాలను ఎన్యు మా మారేటర్లు నమోదు చేసుకున్నారు. సముద్ర లింగాపురం గ్రామంలో నిర్వహించిన సర్వేలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కూరెల్లి రామచంద్రం. నాయకులు పూజ భూమరాజం, ఎల్లం, రాజు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ఉచిత డయాబేటిక్ నిర్ధారణ శిభిరం

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 09, ప్రభాతవార్త ః



లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో ఉచిత డయాబేటిక్ నిర్ధారణ వైద్య శిభిరాన్ని నిర్వహించారు. సిరిసిల్ల పట్టణంలోని పాతబస్టాండ్‌లో ఈ వైద్య పరీక్షలు నిర్వహించారు. డయాబేటిక్ మాసం సందర్బంగా గత ఆరు సంవత్స రాలుగా లయన్స్ క్లబ్ అఫ్ సిరిసిల్ల వారు స్థానిక పాత బస్టాండ్ లో ఉచిత మధుమెహం నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. శనివారం 185 మందికి పరీక్షలు చేయగా 8 మందికి కొత్తగా ఉన్నట్టు నిర్ధారించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారిని ప్రభుత్వ దవాఖాన కు వెళ్ళమని సూచించారు. ఈ శిబిరం లో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బచ్చు భానుచందర్, సెక్రటరీ దోర్నాల శ్యామసుందర్, మాజీ ప్రెసిడెంట్ నంగునూరి శ్రీకాంత్, పిడిజి ఆనంతుల శివప్రసాద్, పల్లం అర్జున్, చొప్పదండి ప్రమోద్ లు పాల్గొన్నారు

## సమగ్ర కుటుంబ సర్వే లో వివరాలు అందజేయాలి

### -తెలంగాణ సంస్కృతిక కళాకారుల బృందం సారధి శ్రీధర్ రెడ్డి

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వే కు ప్రతి ఒక్కరు వివరాలు అందజేసి సహకరించాలని తెలంగాణ సంస్క ృతి సారధి ఎడమల శ్రీధర్ రెడ్డి కళాజాత ప్రదర్శనలో తెలిపారు. శనివారం ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామం లో కలెక్టర్ ఆదేశాల మేరకు కుటుంబ సమగ్ర పై తెలంగాణ సాంస్క ృతిక సారధ్యంలో కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయా మరియు కుల గణన వివరాల కోసం గ్రామం లో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం ఇంటింటికీ వచ్చే ప్రభుత్వ అధికారులకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని అన్నారు.కుటుంబ వివరాలు చెప్పే సమయంలో ఏవిధమైన తప్పులు లేకుండా సమాచారాన్ని అందించాలని అన్నారు.కుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డులు రేషన్ కార్డు ఫోన్ నెంబర్ ధరణి పాసు పుస్తకం అందుబాటు లో పెట్టుకోవాలని ఏ విధమైన పత్రాల జీరాక్స్ లు ఫోటోలు ఇవ్వ వలసిన అవసరం లేదని తెలిపారు. కుటుంబ సభ్యులందరు ఇంటిలో ఉండాలని లేదు , కుటుంబ యాజమాని ఒక్కరూ వివరాలు అందజేయవచ్చు అన్నారు.అదికారుల సమయాన్నివృధా చేయకుండ సమయానుకూలంగా తప్పులు , పొరపాట్లు లేకుండా పూర్తి కుటుంబ సమాచారం సర్వే చేసే అధికారులకు అందించాలన్నారు. ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహణ కల్పిస్తూ మరియు తెలంగాణ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ పాటల ద్వారా అవగాహనా కల్పించారు. కార్యక్రమములో కళా కారులు శ్రీరాముల రామచంద్రం గడ్డం శ్రీనివాస్ వంతడుపుల గణేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# కాంట్రాక్ట్ల కోసం కుమ్మక్కయ్యారు

**-బోనస్ విషయంలో విఫలమైన రెండు కార్మిక సంఘాలు**
**-మేము లేకపోతే కార్మికులకు మనగడే లేదన్నారుగా..**
**-మాజీ కార్మిక సంఘం అధ్యక్షుడు సూర సమ్మయ్య.**

పాలకుర్తి ప్రభాతవార్త :



కార్మికులకు రావలసిన దీపావళి బోనస్ విషయంలో కేశోరాం లోని రెండు కార్మిక సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయని మాజీ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు జీడి నగర్ మాజీ సర్పంచ్ సూర సమ్మయ్య అన్నారు. శనివారం బసంత నగర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎప్పుడైతే యాజమా న్యం కార్మికులకు 16,500 తమ బ్యాంకు ఖాతాల్లో వేసిందో అప్పుడే కార్మిక సంఘాల నాయకులు ఆందోళన బాట పట్టాల్సింది. కానీ తమ స్వలాభం కోసం కాంట్రాక్టుల కోసం కుమ్మక్కయ్యారని ఆయన ఆరోపించారు. దీపావళి ముగిసి దాదాపు వారం రోజులు గడుస్తున్న ఇంకా బోనస్ పై స్పష్టత రాకపోవడం రెండు కార్మిక సంఘాల నాయకుల చేతకానితనమని ఆయన ఆరోపించారు. గతంలో తనను ఎన్నో రకా లుగా విమర్శిం చినప్ప టికీ తాను కర్ణాటక రాష్ట్రంలోని సేడం కార్మికులకు ఇచ్చిన విధంగానే కేశో రాం కార్మికులకు బోనస్ ఇప్పించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. రెండు కార్మిక సంఘాలు బోనస్ విషయంలో ఒక్క గొంతై పోరాడితే దీపావళికి ముందరనే యాజమాన్యం బోనస్ పై దిగివచ్చేదని ఆయన అన్నారు. కేవలం తమ కాంట్రాక్టులు కోసం నాయకులు పోరాడుతున్నారు తప్ప కార్మికుల కోసం కాదని ఆయన ఆరోపించారు. బోనస్ విషయంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టిన పర్మనెంట్ కార్మిక సంఘం రెండు రోజుల గడువు తర్వాత ఆమరణ నిరాహార దీక్ష దిగుతామని యుద్ధం ప్రకటిస్తామని అన్నారు మరి రెండు రోజులు ఇంకా కాలేదా అని ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు అయితే యాజమాన్యం పిలిస్తే తప్ప తాను కలిసేదే లేదని భీష్మించడం కార్మికులను వంచించడం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇద్దరు నాయకుల వల్ల సుమారు ఐదు కోట్ల రూపాయల నష్టం కార్మికులకు వాటిల్లిందని సూర సమ్మయ్య విమర్శించారు. దీక్షల పేరు మీద ఒక నాయకుడు, యాజమాన్యం పిలిస్తే తప్ప కలిసేది లేదంటూ మరో నాయకుడు వ్యవహరిస్తున్న తీరు వల్ల కార్మికులకు నష్టం జరుగుతుందని ఆయన ఆరోపించారు. మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖాన్ సింగ్ మీ పోరాటం విఫలమైన రోజున అండగా ఉంటారు తప్ప వారిని మధ్యలోకి లాగటం ఆశ్చర్యం వేస్తుందని ఆయన అన్నారు. రెండు కార్మిక సంఘాల నాయకుల వైఫల్యానికి మూల్యం చెల్లించుకుంటారని సమ్మయ్య అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తలారి శంకర్, వేల్పుల రాజ్ కుమార్, బాదావత్ శంకర్, చెక్ లాల్, కొమురెల్లి, బడుగు మహేందర్, షబ్బీర్ పాషా తోపాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

ప్రభాతవార్త ఎలిగేడు



తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో శనివారం మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో 336 పిల్లను సర్వే చేసినట్లు ఎంపీడీవో భాస్కరరావు తెలిపారు సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ కుల సర్వేలో బీసీల జనాభాతో పాటు కుటుంబాల ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయన్నారు సమగ్ర ఇంటింటి సర్వేను పెద్దపెల్లి డీఎల్పిఓ వేణుగోపాల్ పర్యవేక్షించి సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బసీరుద్దీన్ ఎనిమినేటర్స్ పాల్గొన్నారు

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా మామిడాల

ప్రభాతవార్త ఎలిగేడు



తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా కార్యవర్గంలోకి ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన సీనియర్ పద్మశాలి నాయకుడు మామిడాల రమేష్ ను రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ గారి ఆదేశాల మేరకు పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకం చేసినట్లు జిల్లా అధ్యక్షుడు అడెపు శంకర్ ప్రకటించారు నా నియమాకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు శంకర్ కు కృతజ్ఞతలు తెలిపాడు పద్మశాలీల ఐక్యత కోసం చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కృషి చేస్తానని తెలిపారు.

# కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

ఓదెల ప్రభాత వార్త :

ఓదెల మండలంలోని కొలనూర్ ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని శనివారం పరిశీలించిన పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ వేణు ఈ సందర్భంగా మరి ధాన్యాన్ని మ్యాచర్ ఎంత వచ్చినది ఇదివరకు ఎంత ధాన్యాన్ని మిల్లులకు పంపించారని సెంటర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తేమశాతం 17 ఉండాలని ఒక బస్తా తూకం 41 కిలోల కన్నా ఒక గ్రామ్ ఎక్కువ కూడా ఉండరాదని మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి అలటు అయిన మిల్లులకు పంపాలని ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతులకు తక్కు పట్టి ఇవ్వాలని అదేవిధంగా గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలి అని కొనుగోలు చేసే నిర్వాహకులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ తో పాటు సెంటర్ నిర్వాహకులు



ఉన్నాను

## మానవత్వం చాటుకున్న ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్

పెద్దపల్లి ప్రభాతవార్త...



అపస్మారక స్థితిలో పడి ఉన్న గుర్తుతెలియని వ్యక్తిని గమనించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ అతన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి మానవత్వాన్ని చాటుకున్నారు . వివరాల్లోకి వెళితే పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఐటిఐ కాలేజీ సమీపంలో గత మూడు రోజులుగా గుర్తుతెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో అక్కడ పడి ఉండగా విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ ముత్యాల శంకర్ గమనించి 108 వాహనానికి సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న 108 బాధితున్ని హుటాహుటిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితునికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ ముత్యాల శంకరును పలువురు అభినందించారు

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త ఎలిగేడు



ఎలిగేడు మండలం శివ పల్లి బురహాన్ మియాపేట సుల్తాన్పూర్ లాల పల్లె గ్రామాల్లో సహకార సంఘం ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను శనివారం పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు మధ్య దళారుల కు తమ ధాన్యాన్ని అమ్ముకోకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడు కాంగ్రెస్ నాయకుడు ప్రకాష్ రావు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్ రావు సీఈఓ కేశెట్టి విక్రములతో పాటు కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు

## భక్తులతో కిటకిడలాడిన శివాలయాలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త




శనివారం శ్రావణ నక్షత్ర కోటి సోమవారం కావడంతో మండలంలోని శివాలయాలు వెంకటేశ్వర దేవాలయాలు భక్తులతో ఉదయాన్నే కిటకిటలాడాలి. భక్తులు పెద్ద ఎత్తున శివాలయాలకు చేరుకొని శివలింగానికి ప్రత్యేక అభిషేకము పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ అర్చకులకు దీపదానం చేసి పండితుల ఆశీస్సులు అందుకున్నారు. సందర్భంగా శివాలయ అర్చకులు పారువెల్లి రమేష్ మాట్లాడుతూ కార్తీక సోమవారం లాగే కోటి సోమవారం కూడా సోమవారం వస్తుందనుకుంటే పొరపాటేనని సోమవారం శివునికి ఇష్టమైన రోజుని, కోటి సోమవారం కోటి సోమవారాల పూజాఫలితాన్ని ఇచ్చే విశేషమైన రోజు కాబట్టి కార్తీక మాసం శ్రావణ నక్షత్రంలో కలిసివచ్చే రోజునే కోటి సోమవారం గా పిలుస్తారని అన్నారు. శ్రావణ నక్షత్రం సూర్యోదయంతో కలిసి ఉన్నందున నవంబర్ 9న కోటి సోమవారంగా జరుపుకుంటున్నారని అన్నారు. కోటి సోమవారం రోజున చేసే ఏ పనైనా దీపం, స్నానం, దానం, ఉపవాసం ఇవన్నీ కోటిరేట్ల అధిక ఫలానిస్తాయని భక్తుల నమ్మకం అన్నారు కార్యక్రమంలో యువ సంకల్పన ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ బండి రామ్మోహన్ మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మా సహనాన్ని పరీక్షిస్తున్నారు

**-యాజమాన్యానికి యూనియన్ అధ్యక్షుని హితవు**

పాలకుర్తి ప్రభాతవార్త



బోనస్ విషయంలో మా సహనాన్ని పరీక్షిస్తున్నారని గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి యాజమాన్యానికి హితవు పలికారు. మీరు కోరినట్టుగా రెండు రోజుల గడువు ఇచ్చామని అయినా గాని ఫలితం లేదని ఆయన అన్నారు. ఒక తల్లి తన పిల్లల తప్పులను కడుపులో దాచుకున్నట్టు యాజమాన్యం కూడా లాభనష్టాలను పట్టించుకోకుండా కార్మికుల కోసం ఆలోచించాలని మనోహర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. సోమవారం వరకు వేచి చూస్తామని తదనంతరం చేపట్టే ఆందోళన కార్యక్రమం ఉధృతంగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. గత ఆరు రోజుల నుండి శాంతియుతంగా నిరసన చేస్తున్నామని ఈ విషయాన్ని యాజమాన్యం గమనించాలని మనోహర్ రెడ్డి సూచించారు. ఆరవ రోజు నిరసన దీక్షలో ప్రధాన కార్యదర్శి దాడి మహేష్ ఇతర కార్మిక నాయకులు పరుశవేణిశ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలు  విడుదల చేయాలిఏఐఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జు

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** ఏఐఫ్ డి స్ కర్నీనగర్ జిల్లా కమిటీ సమావేశం కరీంనగర్ పట్టణం లో నీ వాగేశ్వరి డిగ్రీ కళాశాల ఆవరణలో జిల్లా కార్యదర్శి గడ్డం శ్రీకాంత్ అధ్యక్షతన సమావేశం నిర్వహించినట్లు ఒక ప్రకటనలో శనివారం తెలిపారు.. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగడ్డం నాగార్జున  హాజరైనట్లు వెల్లడించారు. గడ్డం నాగార్జున మాట్లాడుతూ..  రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా తయారయ్యిందన్నారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థ భ్రష్టుపట్టించిందన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం చేయడంలో వైఫల్యం చెందిన విషయాలను కాంగ్రెస్ పార్టీ ఆసరాగా తీసుకొని ఎన్నికల సమయంలో,వివిధ సందర్భాల్లో మేము అధికారంలోకి వస్తే సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తాం అని కాంగ్రెస్ నాయకులు చెప్పడం జరిగిందనీ గుర్తు చేశారు.విద్యార్థి, యువత కాంగ్రెస్ పార్టీ  అధికారంలోకి రావడానికి తీవ్రమైన కృషి చేసారనీ తెలిపారు. ఎట్టకేలకు కాంగ్రెస్ అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొనసాగుతున్నారన్నారు.విద్యాశాఖ  కూడా  ముఖ్యమంత్రి  దగ్గరే పెట్టుకున్నాపటికి  అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తి అవుతున్న కూడా విద్యారంగంలో ఉన్న సమస్యలపై  ఇంతవరకు ఒక్క సమీక్ష సమావేశం కూడా నిర్వహించని పరిస్థితిలో ఉన్నారనీ విమర్శించారు. సాక్షయాత్తు విద్యాశాఖ రేవంత్ రెడ్డి వద్ద ఉండటం వలన రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని అందరూ భావించారు కానీ నేడు దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మొదలుకొని విశ్వవిద్యాలయాల వరకు  అనేక సమస్యలతో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారనీ చెప్పరు. గురుకులాల్లో ఉన్న విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురైతున్నారనీ ,అద్దెభవనాలలో కొనసాగుతున్న వాటికి ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో వారు వాటికి తాళాలు వేయడం జరిగిందన్నారు. విద్యార్థులు స్వచ్ఛందంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్న అధికారుల్లో చలనం కూడా లేదని, సాంఘిక,



సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చూపకపోవడం, నాణ్యతతో కూడిన భోజనం పెట్టకపోవడంతో అనేక మంది విద్యార్థులు అనారోగ్యబారిన పడటం, ఇవన్ని సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారనీ ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు 7,800 కోట్లు బకాయిలు మూడు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు తీవ్ర మనోవేదన చెందుతున్నారనీ తెలిపారు. కోర్సులు పూర్తి అయినా కూడా కళాశాల యాజమాన్యాలు తమ యొక్క ధ్రువపత్రాలు ఇవ్వకపోవడంతో వారు ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి తక్షణమే విద్యార్న్గపై  సమీక్ష నిర్వహించి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు..లేకపోతే విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేశారు.  ఈ కార్యక్రమంలో  జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీకాంత్, జిల్లా నాయకులు అభిరామ్, మహేష్,మనోజ్ తదితరులు పాల్గొన్నట్లు ఆ  ప్రకటనలో తెలిపారు.

# 11 నుండి  జోనల్ స్థాయి క్రీడాలు ఏర్పాట్లను పరిశీలించిన ప్రిన్సిపల్ జగన్నాథం

**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దేవంపల్లి  తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో  జోనల్ స్థాయి క్రీడా పోటీలను ఈనెల 11 నుండి 14 వరకు  జరగనున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం  శనివారం తెలిపారు. ఈ సందర్భంగా  దేవంపల్లి గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం మాట్లాడుతూ... జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో  ఉమ్మడి కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలోని  14 గురుకులాల  నుండి 1200  మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో కబడ్డీ, కోకో, వాలీబాల్, చెస్, క్యారం, ఫుట్ బాల్,హ్యాండ్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్  క్రీడాలు నిర్వహించనున్నట్లు  తెలిపారు. అనంతరం క్రీడస్థల ఏర్పాట్లను  ప్రిన్సిపాల్ జగన్నాథం  స్వయంగా పరిశీలించారు. అలాగే దేవంపల్లి పాఠశాల క్రీడా కారులతో వివిధ, ఆటలను



ప్రాక్టీస్ చేయించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు దేవంపల్లి పీఈటీలు ప్రవీణ్, శివ ప్రసాద్, శేఖర్ లు ఉన్నారు.

# మానకొండూరుకు చేరుకున్న మాలల మహాపాదయాత్ర

**మానకొండూర్, ప్రభాతవార్త:**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణ చేయడం కోసం కుట్ర చేస్తున్నాయని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఆయన చేపట్టిన మాల మహాపాదయాత్ర మానకొండూరుకు శనివారం  చేరుకుంది. ఈ సందర్భంగా మానకొండూర్ మండల మాల మహానాడు అధ్యక్షులు వెంకటస్వామి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పిల్లి సుధాకర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు దళితులను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని ఆరోపించారు.  రాజకీయ నాయకులు దళితులను కేవలం ఓటు బ్యాంకుగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు.  ఈ కార్యక్రమంలో మానకొండూరు మాల సంఘం అధ్యక్షులు వేల్పుల రాములు, జనరల్ సెక్రెటరీ ఉండండి ఆంజనేయులు, సభ్యులు బొల్లం రామస్వామి,



ఉండింటి సామ్సన్, బొల్లం మల్లేశం, ఉండింటి అశోక్, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

**మానకొండూరు తాహ సిల్దార్ రాజేశ్వరి..**

**మానకొండూర్, ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతి యువకులు  ఓటు నమోదు చేసుకోవాలని మానకొండూరు తాహ సిల్దార్ రాజేశ్వరి తెలిపారు. శనివారం మండల పరిధిలోని ముంజంపల్లి, చెంజర్ల, గంగిపల్లి, కొండపలకల గ్రామాలలోని పోలింగ్ బూతులను, ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని  మండల తాహ సిల్దార్  రాజేశ్వరి పరిశీలించారు. ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా భారత ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ ఎన్నికల అధికారి, మానకొండూరు నియోజకవర్గం ఇఆర్వో  అధికారుల ఆదేశాల మేరకు  పలు గ్రామాలలో  మండల తాహసిల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు  ఇప్పటివరకు ఓటు నమోదు చేసుకొని  వారు ఉంటే  తప్పకుండా రెండు రోజుల్లో ఓటు నమోదు చేసుకోవాలని  సూచించారు. ఓటర్ నమోదులో  ఎలాంటి తప్పు ఒప్పులు ఉన్న  సరి చేసుకోవాలని  తెలిపారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం




రెండు రోజులు మాత్రమే కొనసాగుతుందని  తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నయాబ్ తాసిల్దార్ లు సమ్మయ్య, రాకేష్, బి ఎల్ వో లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్ వార్త

# సంబురంగా గోపాష్టమి గోశాలలో ప్రత్యేక పూజలు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని శ్రీగిరిజా, శ్రీలక్ష్మినర్సింహా, శ్రీవిద్యానంద గోశాలతోపాటు దాదాపు 12 గోశాల్లో శనివారం గోపాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గోరక్షా, బజరంగ్దళ్, విశ్వహిందూపరిషత్, రాష్ట్ర గోరక్ష కార్యవర్గ సభ్యులు ఊటుకూరు రాధాకృష్ణారెడ్డి, గోశాలల ప్రధాన అర్చకులు పురాణం మహేశ్వరశర్మ, రామ శంకరవర్మ, తీరునగరి వెంకటద్రిస్వామి ఆచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక గోపూజ నిర్వహించారు. కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించినారు. కార్యక్రమంలో గోశాలల కమిటీ, అధ్యక్షులు ఇనుకొండ నాగేశ్వర్రెడ్డి, చల్ల మోహన్రెడ్డి, అంజిరెడ్డి, లక్ష్మణ్రావు, నాలాల సందీప్కుమార్తోపాటు  పాలకవర్గం,  గోరక్ష,  బజరంగ్దళ్, విశ్వహిందూపరిషత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేడీఆర్ జన్మదిన వేడుకలు




**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఇఫ్కో మాజీ డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్రెడ్డి పుట్టిన రోజు వేడుకలను మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. మహాత్మ నగర్ లోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పొన్నాల సంపత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. ఎల్ఎండీ కాలనీలో మాశెట్టి శివకృష్ణ ఆధ్వర్యంలో దివ్యాంగు పాఠశాలలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో కేడీఆర్ యువసేన ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్రెడ్డి ఆయురారోగ్యాలతో అఐశ్వరాల్యతో మరెన్నో పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు  పొన్నాల సంపత్, మాదన రాజేందర్, మాశెట్టి శివకృష్ణ, కేతిరెడ్డి రాహుల్రెడ్డి, మాతంగి లక్ష్మణ్, పోతురాజు దేవేందర్ ,గడ్డి రమేష్, మడుపు శ్రీనివాస్రెడ్డి, అడిసెర్ల సత్యం, జక్కని రవి, గూడ తిరుపతి, అక్బర్, కొండ్ర రాజు, కేడీఆర్ యువసేన సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉపగ్న హోమ్స్ నూతన అధ్యక్షులు గా చంద్రశేఖర్

**తిమ్మాపూర్, ప్రభాత వార్త..**

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ పరిధిలోని ఉపగ్న హోమ్స్ నూతన అధ్యక్షులు గా చందా చెంద్రశేఖర్,  ప్రధాన కార్యదర్శి రజినీ,ఉపాధ్యక్షులు జాన్ నెల్సన్, సంయుక్త కార్యదర్శి రాకేష్, క్యాషియర్ మార్క కనుకయ్య గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భం గా అధ్యక్షులు చంద్ర శేఖర్ మాట్లాడుతూ ఉపగ్న హోమ్స్ ను అందరి సహకారం తో అభివృద్ధి చేస్తానని అన్నారు. నాకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నటనకు అస్కార్ అవార్డు ఇవ్వాలి

## ఎద్దేవ చేసిన ఒడితల ప్రణవ్..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ),
ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో దళితబంధు రెండోవ విడుత నిధుల విడుదల విషయంలో, హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి ఆయనే కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, హీరోగా చేసిన నటనకు అస్కార్ అవార్డు ఇవ్వాల్సిందేనని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, పిసిసి సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి, రాష్ట్ర ఎస్సి అట్రాసిటి చైర్మన్ తిప్పారపు సంపత్‌లు శనివారం సాయంత్రం సింగాపూర్‌లో అత్యవసరంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌశిక్‌రెడ్డి తీరుపై ఎద్దేవ చేసారు. హుజురాబాద్‌లో దళితబంధు లబ్దిదారుల కోసం, డబ్బులు ఇప్పిస్తామంటూ, తన ఇంటి వద్దకు దరఖాస్తులతో రావాలని, ప్రకటన విడుదల చేసి, దళితులను రెచ్చగొట్టి, వారిని రోడ్డున పడేసిన కౌశిక్‌రెడ్డి దిగజారుడుతనానికి ఈ సంఘటన ఒక నిదర్శనం అన్నారు. కౌశిక్‌రెడ్డి మీ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలోనే దళితబంధు పథకం పెట్టి, మీరే నిధులు మంజూరు చేసి, ఎన్నికల కోడ్ రాగానే అకౌంట్లలోని డబ్బులను ఫ్రీజింగ్ చేసి, ఆ నిధులను మళ్లించుకుని పబ్బం గడుపుకున్న ప్రభుత్వం మీది కాదా..? అప్పుడు నీవు ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ కావా..? సిగ్గుందా..? గుర్తుకు తెచ్చుకో.. అంటూ ప్రణవ్ వాడిగా.. వేడిగా మాట్లాడారు. మా ఇంటికి రండి.. దళితబందు దరఖాస్తులు తీసుకుంటు న్నామని, అంబేద్కర్ చౌరస్తాకు దళిత సొదరులను తీసుకురావాల్సిన పని ఏముందని, ప్రణవ్ బాబు సూటిగా ప్రశ్నించారు..? ఒక పథకం ప్రకారమే ఇదంతా కౌశిక్‌రెడ్డి కథ, స్క్రీన్‌ప్లే రచించుకున్నాడని, పోలీసులు ఎమ్మెల్యేపై ఎక్కడ చేయి చేసుకోలేదని, నాటకాలు ఆడుతూ, అస్కార్ అవార్డు కోసం, కౌశిక్‌రెడ్డి పోటి పడ్డాడని ప్రణవ్ తీవ్రంగా దుయ్యబట్టారు. ఇప్పటికైన కౌశిక్‌రెడ్డి నాటకాలు బంద్ చేయి అంటూ ప్రణవ్ సూచించారు. రెండోవ విడుత దళితబంధు ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రెండేండ్లుగా దళితబంధు ఎందుకు ఇవ్వలేదని ప్రణవ్ ప్రశ్నించారు. కమీషన్ పేరు మీద, దళారులు దండుకోవడానికి రెండు ఏళ్ల క్రితం దళితబంధు డబ్బులు ఆపారన్నారు. ఆ డబ్బులు విడుదల చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వ కృషి చేస్తుందన్నారు. దళితబంధు విషయంలో కౌశిక్‌రెడ్డి మాటలు నమ్మి, లబ్దిదారులు మోసపోవద్దని, బిఆర్ఎస్ డ్రామా స్కూల్‌లో కౌశిక్‌రెడ్డికి అస్కార్ అవార్డు ఇవ్వవచ్చున్నారు. దళితుల జోలికి వస్తే ఊరుకోమని, రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఇవన్ని, కౌశిక్‌రెడ్డి చేస్తున్నాడని, కబర్దార్ కౌశిక్‌రెడ్డి.. నీ డ్రామాలు ఆపాలని ప్రణవ్ బాబు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, సుంకరి రమేష్, పర్లపల్లి నాగరాజు, పాతకాల అనిల్, పూదరి రేణుక, శివకుమార్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పలువురు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## ఒడితల ప్రణవ్

**- తరుగులేకుండా ధాన్యం కొనుగోళ్లు.. సంతోషం..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ),
ప్రభాతవార్త:

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత 11నెలలుగా చేస్తున్న ప్రజాపరిపాలన అన్ని వర్గాల మన్నలను పొందిందని, అందులో ముఖ్య ంగా అన్నదాతకు కాం గ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందని, హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. శనివారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం, రామన్నపల్లిలో ధాన్యం కొనుగోళు కేంద్రాలను ప్రణవ్, పిసిసి సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నేత దేశిని కోటిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ప్రభుత్వం సన్న వరిధాన్యానికి క్వింటాకు అదనంగా 500 రూపాయలు చెల్లిస్తుందని, ఎలాంటి కటింగ్‌లు లేకుండా ధాన్యం కొనుగోళ్ల జరుగుతుందని, చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ధర్మారం ప్రాథమిక సహాకార సంఘం నూతన భవనానికి 20లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని రైతులకు ప్రణవ్ వివరించారు. సన్నవడ్ల పండించిన ప్రతి ఒక్క రైతుకు ప్రభుత్వం మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తు న్నదని ప్రణవ్ వెల్లడించారు. రామన్నపల్లిలో వరిధాన్యం కొనుగోలు కేం ద్రాలను పరిశీలించిన అనంతరం అక్కడి రైతులతో ముచ్చటించి, ధాన్యం కొనుగోళ్ల తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. రైతాంగానికి ఇచ్చిన మాటకు కట్టుబడి, ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేం ద్రాలను ప్రారంభించిందన్నారు. రైతులు ఎవరు దళారులకు అమ్ముకోవద్దని, పండించిన ప్రతి



చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రణవ్ భరోసా ఇచ్చారు. ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. ఇప్పటికే ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులతో, మిల్లర్లతో మాట్లాడారని, ధాన్యం దింపుకునే సమయంలో మిల్లర్లు ఎలాంటి ఇబ్బందులు గురిచేయకూడదని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ధర్మారం సింగిల్ విండో చైర్మన్ కటంగూరి శ్రీకాంత్‌రెడ్డి, సుంకరి రమేష్, పుల్లూరి సదానందం, పాతకాల అనిల్, సలీం పూదరి రేణుక శివ కుమార్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిషేదంపై సాంస్కృతిక సారధుల కళా ప్రదర్శన

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు. డ్రగ్స్, తంబాకు, మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దని, పొగాకు వాడకం వల్ల జీవితాలు పాడు అవుతాయని ఆట, పాట, మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి, పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి అందించాలని అదే విధంగా పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదే విధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం పై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరు సంజీవ్, అంతర్పుల ఝాన్సీ, కిన్నెర, శ్రీలత, అనుముల శిరీష, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు బస్ పాసుల పంపిణీ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో హరిహర ట్రస్ట్ పోషక సమితి ఆధ్వర్యంలో 55 మంది దివ్యాంగులకు శనివారం హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ బస్ పాస్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దివ్యాంగులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... వారికి 50 శాతం సబ్సిడీతో ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ ప్రతి సంవత్సరం బస్‌పాస్ లను అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రవేశపెట్టిన ఉచిత ప్రయాణం లగ్జరీ బస్ లలో లేదని, 50 శాతం సబ్సిడీ తో పొందవచ్చున్నారు. ఆర్టీసిని లాభాల బాటలో తీసుకురావాడానికి ప్రజలంతా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి సూపర్‌వైజర్ లు సాయి చరణ్, ఐలయ్య, హరిహర ట్రస్ట్ సభ్యులు దేవేందర్ రెడ్డి, సరోత్తం రెడ్డి, శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# హుజూరాబాద్ వార్త



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో గల వరి ధాన్యం కేంద్రాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరిశీలించారు. వరి ధాన్యం కేంద్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎవరు అధైర్యపడవద్దని, తాను అన్ని విధాల రైతులకు న్యాయం జరిగే విధంగా త్వరితగతిన వరి ధాన్యం మిల్లులకు తరలి వెళ్లేలా కృషి చేస్తానని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బోయిని ఎల్లేష్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు కూస రవీందర్, వన్నెల రమణా రెడ్డి, కట్ట లచ్చయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, వైస్‌చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఉయ్యాల శ్రీనివాస్, నాగుల వంశీ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్ద చెరువులో చేప పిల్లల పంపిణీ

**- తగ్గిన చేప పిల్లల పంపిణీ పై పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం**

కమలాపూర్, ప్రభాత వార్త:



హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కమలాపూర్ పెద్ద చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కమలాపూర్ చెరువులో చేప పిల్లల పంపిణీ పై అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపల సంపదను పెంపొందించడానికి, మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పాటునందించేందుకు ఉచిత చేప విత్తనాలను పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఇది మత్స్య సంపదను గణనీయంగా పెంచి మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపిందని ఆయన పేర్కొన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులకు అందించే ఉచిత చేప పిల్లల సంఖ్యను తగ్గించిందని, ఇది అన్యాయమని కౌశిక్ రెడ్డి విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కమలాపూర్ చెరువులో 3.3 లక్షల చేప పిల్లలు పంపిణీ చేసిందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 1.6లక్షల పిల్లలను మాత్రమే అందించిందని, ఇది మత్స్య సంపదను తగ్గిస్తుందని, మత్స్యకారులను మోసం చేస్తుందని మత్స్యకారుల జీవనోపాధిని ప్రభావితం చేస్తుందని ఆయన ఎత్తి చూపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పేరాల సంపత్ రావు, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు మురళి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, లక్ష్మణ్ రావు, సమ్మయ్య, సాంబయ్య, రవీందర్, నాయకులు మత్స్య సహకార సంఘం కమిటి సభ్యులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన వాసవి వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

వాసవి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షునిగా పల్లెర్ల రాజు,గౌరవ అద్యక్షులుగా చాకినం కిషన్,ముఖ్య సలహాదారుగా శంకర్ లింగం నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేయగా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ బోడ్ల జగదీష్,ప్రసాద్,కిరణ్,నాగభూషణం,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వ్యాప్తంగా విశిష్టత కలిగిన ప్రాజెక్ట్ ఓసిపి 1

**- రక్షణ లేని ఉత్పత్తి ముఖ్యం కాదు**

**- ఓసిపి I పిఓ జె.రాజశేఖర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి వ్యాప్తంగా విశిష్టత కలిగిన ప్రాజెక్ట్ ఓసిపి 1 అని, దేశ వ్యాప్తంగా గనులకు ఇచ్చే రేటింగ్‌లో ఓసిపి 1కు 5 స్టార్ రేటింగ్ సాధించడమే అందుకు నిదర్శనమని ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్ అన్నారు. ఓసిపి 1 నూతన ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా జంగిటి రాజశేఖర్ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం ఉదయం రిలే సి ఉద్యోగులను, అధికారులను ఉద్దేశించి సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఓసిపి 1 గనికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యంలో ఇంకా 50శాతం ఉత్పత్తి సాధించాలని, అందుకు ఉద్యోగులందరూ తమవంతు కృషి చేయాలని అన్నారు. ఉత్పత్తి లక్ష్యాలను సాధించినప్పుడే లాభాల వాటా పొందగలమని, ఉద్యోగులం దరూ పని గంటలను పూర్తిగా వినియోగించినప్పుడే ఓసిపి 1కు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సకాలంలో సాధించగలమని, అందుకు ఉద్యోగులు, సూపర్ వైజర్లు, యూనియన్ ప్రతినిధులు, అధికారులు అందరూ కృషి చేసి ఓసిపి 1 తద్వారా ఏరియా, సంస్థకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడంలో పాటు పడాలని కోరారు. ఉత్పత్తి ముఖ్యమే కానీ, రక్షణ లేని ఉత్పత్తి ముఖ్యం కాదని పునరుద్ఘాటించారు. రక్షణతో ఉత్పత్తిని సాధించే దిశలో ఎలాంటి సలహాలు, సూచనలైనా యాజమాన్యానికి తెలియజేయాలని, వాటిని తప్పకుండా స్వాగతిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని మెనేజర్ ఉదయ్ హరిజన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ డిటి రావు, ఐఎన్‌టియుసి నాయకులు గడ్డం తిరుపతి, సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాస రావు, అధికారులు కోటయ్య, ఎల్.వినాయక్, డివైపిఎం సునీల్ ప్రసాద్, సంక్షేమాధికారి సాయికృష్ణ, ఇతర అధికారులు, ఉద్యోగులున్నారు.

# మిల్లెట్స్ ప్రాసెసింగ్ ఫ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం కింద లబ్ధిదారురాలు కందుల పుష్పలత సతోష్ అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో మిల్లెట్స్ ప్రాసెసింగ్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను ప్రారంభించారు. శనివారం జరిగిన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి హాజరై పరిశ్రమ శాఖ జనరల్ మెనేజర్ మధుసూదన చారి, లీడ్ డిస్ట్రిక్ట్ మెనేజర్ వెంకటేష్, ఇండస్ట్రీయల్ ప్రమోషన్ ఆఫీసర్ మధులత, జిల్లా రిసోర్స్ పర్సన్ రామకృష్ణతో కలిసి ప్రారంభించారు. పిఎం ఎఫ్ఎంఇ పథకం కింద లభించిన 35శాతం సబ్సిడీతో ఈ యూనిట్‌ను ప్రారంభించడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ యూనిట్ మిల్లెట్స్ ప్రాసెసింగ్ ద్వారా స్థానిక వ్యాపారాన్ని పెంచడమే కాకుండా, ఉపాధి అవకాశాలను కూడా కల్పించగలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఇంటింటి సర్వే ను పరిశీలించిన కలెక్టర్

షెద్దపల్లి ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక,ఆర్థిక, విద్య,ఉపాధి, రాజకీయ కుల సర్వే ను జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష శనివారం పెద్దపల్లి పట్టణంలోని 18వ వార్డులో సర్వేను పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎటువంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని , సర్వేకు వచ్చే సిబ్బందికి ప్రజలు వారి వివరాలు తెలియజేసి సిబ్బందికి సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, రెవిన్యూ డివిజనల్ అధికారి బొద్దుల గంగయ్య ,మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ ,జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, సూపర్వైజర్ సింధూర ,ఇన్యుమరేటర్స్ సదానందం, మంజుల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఓటూజిఎంకు సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఎస్ఓటూజిఎంగా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన రాముడును గుర్తింపు సంఘం ఎఐటియుసి బ్రాంచ్ నాయకత్వం శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు బి.శ్యాంసన్, గంధం సాంబశివ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవుల రవికుమార్, కోశాధికారి వెంకటేశ్వర్లు, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ చిట్టంపల్లి మహేందర్, ఎస్అండ్‌పిసి సెక్రటరీ ఎ.నర్సయ్య, నాయకులు పిడుగు రమేష్, మదన్ మోహన్, రమేష్, అమృత్, మహిళా ఇన్‌ఛార్జి సమత, దివ్య తదితరులున్నారు.



## ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- కుటుంబం సర్వే వివరాలను పక్కాగా సేకరించాలి**

సుల్తానాబాద్ ప్రభాత వార్త...



ధాన్యం కొనుగోలు ను త్వరగా పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష ఆదేశించారు . శనివారం కలెక్టర్ సుల్తానాబాద్ మండ లంలో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించారు. మండలంలోని గర్రెపల్లి గ్రా మంలో ఏర్పాటుచేసిన ఐకెపి , పి. ఏ .సి.ఎస్, భూపతిపూర్, కాట్నపల్లి లోని ఐకెపి , పి. ఏ .సి.ఎస్ కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని మిల్లులో కోతలు లేకుండా చూడాలన్నారు . కొనుగోలు కేంద్రాల వద్ద వచ్చిన ధాన్యాన్ని ప్యాడి క్లీనర్లతో ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. హమాలీల సమస్య లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి కుటుంబం యొక్క వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి అన్ని నమోదు చేయాలని సర్వే కొరకు వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక, సంబంధిత అధికారులు ఉన్నారు

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్

**ఆస్పత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి**

పెద్దపల్లి ప్రభాతవార్త...

పెద్దపల్లిలోని మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని , జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష ఆకస్మికంగా సందర్శించారు .ఆసుపత్రిలోనే ల్యాబ్, ఓపి విభాగాన్ని తనిఖీ చేశారు. ల్యాబ్ రిపోర్ట్ లు త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆస్పత్రి ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల తో మర్యాదపూర్వకంగా ఉండి వారికి తగిన పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వాలన్నారు. పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

పెద్దపల్లి వార్త
పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## బైపాస్ రైల్వే లైన్ తో రైతులకు నష్టం

పెద్దపల్లి ప్రభుత్వ వార్త....



పెద్దపల్లి నుండి కరీంనగర్ వెళ్తున్న రైల్వే లైన్ , పెద్దపల్లి నుండి సికింద్రాబాద్ వెళ్లే రైల్వే లైన్ల మధ్యలో పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామం వద్ద నూతనంగా బైపాస్ రైల్వే లైన్ నిర్మించడం జరుగుతున్నదిని బైపాస్ రైల్వే లైన్ కారణంగా చీకురాయి , పెద్దబొంకూర్ గ్రామాల రైతులకు చెందిన దాదాపు 500 పై చిలుకు ఎకరాల వ్యవసాయ భూములకు దారి మూసి వేయబడుతున్నదని దీంతో రైతులకు తీవ్ర నష్టం ఏర్పడి ఇబ్బందులు కలుగుతాయని వెంటనే బైపాస్ రైల్వే లైన్ పై అండర్ పాస్ నిర్మాణం ఏర్పాటు చేస్తే రైతులకు న్యాయం జరుగుతుందని పెద్దపల్లి మండల బిజెపి అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కి వినతి పత్రం సమర్పించారు . అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ , ఒళ్ళే తిరుపతి ఉన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

జూలపల్లి,ప్రభాతవార్త:



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా శనివారం జూలపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ లలో సామాజిక,ఆర్థిక,ఉపాధి, రాజకీయ,కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) సమగ్రవంతంగా ప్రారంభించడం జరిగింది.ఈ సర్వేలో సూపర్వైసర్లు,ఎన్యుమరెటర్స్ పాలుగొన్నారు.ఎంపీడీవో పద్మజ,తాసిల్దార్ స్వర్ణలత,ఎంపీ ఓ అనిల్ రెడ్డి,ఏఎస్ఓ లు,ఎన్యుమరెటర్స్ చేస్తున్న సర్వేను పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన డి ఆర్ డి ఓ

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో శనివారం డిఆర్డిఓ రవీందర్ వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వర్ధాన్యాన్ని 17 మించకుండా ఉండాలన్నారు ధాన్యాన్ని శుభ్రపరచాలన్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొనుగోలు కేంద్రం ఇన్చార్జి నిర్మలనిర్వాహకులు సుజనా తదితరులున్నారు



# ప్రగల్భాలు మాని పరిపాలన మీద దృష్టి పెట్టు

**- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



చొప్పదండి ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్రలో కెసిఆర్ తిట్ల పురాణంకే సరిపోయిందని ప్రగల్భాలు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ సాధకుడు నీ తండ్రి వయసున్న కెసిఆర్ మీద రేవంత్ నోటికొచ్చినట్లు మాట్లాడడంపై ఆయన తీవ్రంగా ఖండించారు. కెసిఆర్ కాలి గోటికి కూడా సరిపోని నువ్వు సిఎం స్థాయి దిగజారి మాట్లాడుతున్నావని అన్నారు. తప్పు మీద తప్పు చేసి వదరుబోతులా ప్రవర్తిస్తున్న రేవంత్ రెడ్డి తీరును తెలంగాణ ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. నీ పుట్టిన రోజున తండ్రి వయసున్న కెసిఆర్ మీద తెలంగాణ కోసం కొట్లాడిన గొప్ప వ్యక్తి మీద నువ్వు చేసిన నీచమైన వ్యాఖ్యలు అత్యంత హేయమని పేర్కొన్నారు. నీలాగా వికృతంగా మాట్లాడే ముఖ్యమంత్రి ని ఈ దేశం ఎప్పుడు చూసి ఉండదని అన్నారు. మూసీ నీళ్ల మురికితో కడిగినా నీ నోరు మురికి పోదని, నీ వంకర బుద్ధి ఇగ మారదని తెలిపారు. నీలాగా చిల్లరగా మేము మాట్లాడలేమని అన్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన గంబీరమైన చరిత్ర బిఆర్ఎస్ పార్టీకి ఉందని అన్నారు. బ్యాగులు మోసి, బ్యాగులు పంచి అడ్డ తోవను అధికారంలోకి వచ్చిన నీచ చరిత్ర నీదేనని అన్నారు. నీ దోపిడిని నీ దొంగబుద్ధిని నిరూపించి ప్రజా క్షేత్రంలోనే నీకు బుద్ధి చెప్పేందుకు ప్రజల సిద్దంగా ఉన్నారని అన్నారు. పిచ్చి ప్రగల్బాలు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని కోరారు. నిరంకుశత్వం మాని నిర్మాణాత్మక నిర్ణయాలపై శ్రద్ధ చూపాలని అన్నారు.

## రాష్ట్ర మైనార్టీ కమీషన్ చైర్మన్‌ను కలిసిన మైనార్టీ రైట్స్ ఫోరం అధ్యక్షుడు మీర్‌ఖాజీం అలీ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమీషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ శనివారం జగిత్యాల జిల్లాలో పర్యటించగా డా.విఆర్కే ఫార్మసీ కాలేజీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను డా.విఆర్కే ఫార్మసీ కాలేసజీ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్,మైనార్టీ రైట్స్ ఫోరం అధ్యక్షుడు జగిత్యాల సెంట్రల్ ముస్లిం కమిటీ మాజీ అధ్యక్షుడు మీర్‌ఖాజీం అలీ తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమీషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్బంగా తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమీషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ డా.విఆర్కే కాలేజి పునఃప్రారంభం కావడం పట్ల షాదాన్ ఎడ్యుకేషన్ సొసైటీ హైదరాబాద్ చైర్మన్ డా.మహమ్మద్ షా అలం రసూల్ ఖాన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## కౌశల్య నేత్రదానం చేసి ఇద్దరు అంధులకు వెలుగు నింపింది

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం దేశరాజపల్లి గ్రామానికి చెందిన కౌశల్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. ఆమె కళ్ళను దానం చేయాలని ఆమె కుటుంబం నిర్ణయించింది. తర్వాత వాటిని హైదరాబాద్ లోని ఐ ఇన్స్టిట్యూట్ కి తరలించారు. ఈ విరాళాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మాచారి, మిత్రుడు ఆకుల మహేందర్ అందించారు. తమ మాతృమూర్తిని కోల్పోయిన బాధలో ఉన్నప్పటికి కౌశల్య కుమారులు రమేష్, రాజమణి, సురేష్, వాణి, అంజన్, లావణ్య నేత్రదానానికి అంగీకరించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రావణ్ కుమార్, ఇతర అధికారులు నిస్వార్ధంగా ఆ కుటుంబం చేస్తున్న పనిని కొనియాడారు. కౌసల్య నేత్రదానం ఇద్దరు వ్యక్తులకు వెలుగునిస్తుందని ఆమె కుటుంబం యొక్క దాతృత్వం నిజంగా స్ఫూర్తిదాయకమని శ్రావణ్ కుమార్ అన్నారు. ఫౌండేషన్ అధికారులు కూడా కౌశల్య కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

**- కౌశల్య కు నివాళి....**

మరణంలో కూడా కౌశల్య తన నిస్వార్థ చర్యతో ఇతరులను ప్రేరేపించడం కొనసాగించింది. ఆమె విలువైన దృష్టి బహుమతిని పొందిన ఇద్దరు వ్యక్తుల ద్వారా ఆమె వారసత్వం కొనసాగుతుంది.

## రైతును రాజుగా చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం**

**- పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ప్రారంభం**

ముత్తారం, ప్రభాతవార్త.



రైతును రాజుగా చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం అన్నారు. ముత్తారం మండల కేంద్రంతోపాటు అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం హాజరై కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏనాడూ రైతులను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏక కాలంలో రెండు లక్షల రుణ మాఫీ చేయడం జరిగిందని అన్నారు. అంతేగాకుండా రైతుల పండించిన పంటకు తగిన మద్ధతు ధర కల్పించడం జరుగుతుందని అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతన్న దళారులకు విక్రయించి మోసపోకుండా ప్రభుత్వంచే ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించిన మద్ధతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మాజీ సర్పంచ్‌లు తూటి రజిత రఫీ, తాటిపాముల వకులా రాణి శంకర్, పిఎసిఎస్ ఉపాధ్యక్షుడు ఏలువాక కొంరయ్య, డైరెక్టర్లు రాంపల్లి గోపాల రావు, అల్లం నిర్మల పాపయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లినేని బుచ్చం రావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వినీత్, సోషల్ మీడియా మండల ఇన్‌ఛార్జి కోల విజయ్, రైతులున్నారు.

## బాలపల్లి లో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల అగ్రికల్చర్ ప్రభాత వార్త

పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన పశువుల కు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు జగిత్యాల మండలం బాల పల్లి గ్రామంలో శనివారం 66 ఆవులు 157 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మతి సూక్ష్మజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని పాడి రైతులకు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో పొలాస వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ పోరుమల్ల వెటర్నరీ అసిస్టెంట్ గరిగంటి రవి ఆఫీస్ సబార్డినేట్ అనిత సహాయకుల అఫ్రోజ్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ సుప్రియ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు





## బాలికల గురుకుల విద్యార్థులకు వైద్య పరీక్షలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకుల కళాశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతినెల రెండవ శనివారం విద్యార్థులకు మండలములోని ప్రభుత్వ ప్రాథమికొన్నత ఆసుపత్రి వైద్యులు వైద్య సేవలను అందిస్తారు. మండల వైద్యాదికారి డాక్టర్ కీర్తన విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి, సిహెచ్ఓ వెంకటస్వామి, ఆశా వర్కర్లు పద్మ పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చొప్పదండి ప్రభుత్వ ఆసుపత్రిలో మొదలైన ప్రసవాలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మళ్లీ ప్రసవాలు చేయడం ప్రారంభించారు. గత మూడు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేయలేదు. ఇక్కడి గర్భిణీ స్త్రీలను ప్రసవాల కోసం కరీంనగర్ మాత శిశు కేంద్రానికి ఆశ వర్కర్లు తీసుకువెళ్లి చికిత్స అందించేవారు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్ పర్యవేక్షణలో చొప్పదండి ప్రభుత్వ ఆసుపత్రిలో మండల వైద్యాధికారి కీర్తన మొదటి ప్రసవాన్ని చేశారు. ఈ మేరకు రాగం మానస చొప్పదండి ప్రభుత్వాసుపత్రికి రావడంతో వైద్యులు శనివారం తెల్లవారుజామున ప్రసవాన్ని చేశారు. మండల వైద్యాధికారి కీర్తన ప్రసవాన్ని తన సిబ్బందితో కలిసి చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటస్వామి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణం లోని జ్ఞాన సరస్వతి ఆలయం ద్వితీయ వార్షికోత్సవానికి విరాళాన్ని అందించి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన బీమనాథుని సరస్వతి నర్సయ్య దంపతుల కుమారుడు బీమనాథుని రాజు ఆలయ వార్షికోత్సవానికి పదివేల నూట పదహారు రూపాయలను విరాళంగా అందించారు. ఈ మేరకు నగదును ఆలయ నిర్వాహకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, గుర్రం ఆనందరెడ్డిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్, కళాశాల ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు భరోసా సిఎం సహాయ నిధి

## - ప్రజా ప్రభుత్వంలో ఆరోగ్యానికి పెద్దపీట

కొనరావుపేట, ప్రభాతవార్త.

అనారోగ్యంతో బాధ పడుతూ వైద్య ఖర్చులను భరించేంత ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు సిఎం సహాయ నిధి భరోసాగా నిలుస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. అనారోగ్యంతో బాధ పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న కొనరావుపేట మండలం వెంకట్రావ్‌పల్లి గ్రామానికి చెందిన పులిసే ప్రమీలకు 21వేలు, దాసరి దివ్యకు 25వేలు, ఉప్పుల నారాయణకు 37,500 రూపాయల విలువజేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు అయ్యాయి. ఈ మేరకు శనివారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జోగ్రిగ వెంకటేశం ఆధ్వర్యంలో లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెక్కులు మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డికి, మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు, కృషి చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషాకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ నాయకులు పల్లె రవీందర్ రెడ్డి, మంతెన నరేష్, యూత్ అధ్యక్షులు నాలుక వేణు, పారిపల్లి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కార్యకర్తలు చెరుకుపల్లి నరసింహా రెడ్డి, పల్లం లింగయ్య, మాధవ రెడ్డి, మల్లయ్య, రవి తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - యూనియన్ బ్యాంక్ అధికారులు

కొనరావుపేట, ప్రభాతవార్త.



బీమా పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ అధికారులు సూచించారు. జన్ సురక్ష కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కొనరావుపేట వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వం కల్పించిన బీమా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అర్హులందరికీ బీమాను వర్తింపజేశారు. ఇందులో భాగంగా పిఎంఎస్‌బివై, పిఎంజెజెబివై, అటల్ పెన్షన్ యోజన పథకాలను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ బిసి కమటం ఆదర్శ్, సిఎఫ్ఎల్ కౌన్సెలర్లు ఎం.శ్రావణ్ కుమార్, ఓ.అభిషేక్, ఓ.వంశీకృష్ణ, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

## ప్రతి ఒక్కరూ సమగ్ర సర్వేలో పాల్గొనాలి

### -జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్

సారంగాపూర్,ప్రభాతవార్త :



ఏ ఒక్కరు మిస్ కాకుండా ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఏన్యూమరేటర్లను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్ ఆదేశించారు. రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే శనివారం నుండి ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్ మండలంలోని రేచపల్లి గ్రామంలో కుటుంబ సర్వే నిర్వహిస్తున్న తీరును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మన ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రత్యేక అధికారికి సూపర్వైజర్లకు తెలియజేయాలని ఎన్యుమరేటర్లను ఆదేశించారు. శనివారం మొదటి రోజు కాబట్టి ఎలాంటి పొరపాటు జరగకుండా వివరాలను పొందుపర్చాలని సూచించారు. ఈ సర్వే ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అందించేందుకు తోడ్పడుతుంది కాబట్టి ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే మండల ప్రత్యేక అధికారి సుజాత పెంబట్ల, ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న కుటుంబ సర్వేను పరిశీలించారు. ఆమె పలు సూచనలు చేశారు. జిల్లా అధికారి రఘువరన్‌తో ఎంపివో శశికుమార్, పంచాయతీ కార్యదర్శులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### - తహశీల్దార్ శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా శనివారం చందుర్తి మండల కేంద్రంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను తహశీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫార్మా ప్రకారం యాజమానులతో మాట్లాడుతూ సర్వే వివరాలు నమోదు చేసుకోవాలని అన్నారు. సర్వేపై ఎన్యూమరేటర్లకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, ఐకెపి సిబ్బంది, గ్రామస్తులున్నారు.

## మత్స్యకారుల జీవనోపాధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

### - జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య

కొనరావుపేట, ప్రభాతవార్త.



ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్యకారుల జీవనోపాధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య అన్నారు. కొనరావుపేట మండల పరిధిలోని 16 మత్స్య సహకార సంఘాలకు మండల కేంద్రంలో గల గంగమ్మ ఆలయం వద్ద జిల్లా మత్స్య సహకార సంఘం ఛైర్మన్ చొప్పరి సదానందంతో కలిసి ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాసిన్ చెరువులో చేపల పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకారులకు పంపిణీ చేస్తున్న ఈ చేప పిల్లలను చెరువులో పెంచి, తద్వారా జీవనోపాధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ అంబటి శేఖర్, కూర పోశయ్య, మత్స్యకారులు తదితరులున్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### -తాసీల్దార్ శ్రీలత

-రుద్రంగి, ప్రభాత వార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తాసీల్దార్ శ్రీలత అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా శనివారం రుద్రంగి మండల కేంద్రంలో జరుగుతున్న సమగ్ర కుటుంబసర్వేను తాసీల్దార్ శ్రీలత పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొఫార్మా ప్రకారం యజమానులతో మాట్లాడుతూ సర్వే వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. సర్వేపై ఎన్యూమరేటర్లకి తగిన సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నవీన్, ఎంపీఓ సుధకార్, రెవెన్యూ సిబ్బందితో పాటు గ్రామస్తులు ఉన్నారు.

## అనారోగ్య బాధితునికి రూ.2లక్షల50వేల ఎల్ఓసి

### - మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### - కృతజ్ఞతలు తెలిపిన బాధితుని కుటుంబ సభ్యులు

రుద్రంగి, ప్రభాతవార్త.

అనారోగ్యంతో బాధ పడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వైద్య ఖర్చుల కోసం దరఖాస్తు చేసుకున్న రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఒద్యారపు మోహన్‌కు రూ.2లక్షల 50వేల రూపాయల ఎల్ఓసి చెక్ మంజూరు అయ్యింది. వైద్య ఖర్చులకై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా ఈ ఎల్ఓసి చెక్ మంజూరు అయ్యింది. ఈ మేరకు బాధితుని కుటుంబ సభ్యులకు ఎల్ఓసి చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఒద్యారపు మోహన్‌కు అత్యవసర చికిత్స అవసరం ఉన్నందున ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో మాట్లాడి, సిఎంఆర్ఎఫ్ నుంచి 2.50లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించారని తెలిపారు. కాగా ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా మోహన్, అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత కంటి శ్రస చికిత్సలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పావని కంటి ఆసుపత్రి, ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గ పరిసర ప్రాంతాలకు చెందిన నిరుపేద 12 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి, ఉచిత కంటి అద్దాలు, మందులు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో డా.విజయ్, నాయకులు బాల ముకుందం, ఆరుముల్ల పవన్, రంగు మహేష్, శ్రీరామ్ భిక్షపతి, భోగ అరవింద్, శ్రీకాంత్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో నిరంతర పర్యవేక్షణ చేయాలి**

**-ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు,ఎమ్మెల్యేలను ఆహ్వానించాలి**

**-సర్వే ప్రక్రియను యావత్తు దేశం మొత్తం తెలంగాణను గమనిస్తున్నది**

**-ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





జిల్లాలో హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకొని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు ఎన్యూమరేటర్లచే సర్వే ప్రక్రియను పకడ్బందీగా నమోదు చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.శనివారం నుండి ప్రారంభమైన సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయ,కుల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వేపై సిఎస్ శాంతికుమారి,ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ శనివారం నుండి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు.ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు జిల్లా కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు.సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తాయని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లుకు సమాచారం ఇవ్వాలని సూచించారు.సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమ రేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచిం చారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేల ఆహ్వానించాలని తెలిపారు.సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడుతాయని తెలిపారు.హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించాలని అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను ఎన్యూమరేటర్లను ప్రణాళిక శాఖ అధికారులను డిప్యూటీ సిఎం అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు.యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తుందని నిబద్ధతతో పూర్తిచేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు.ఏవైనా సమస్యలు తలెత్తితే జిల్లా కలెక్టర్లు,ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి,ఇతర ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని, వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిం చాలని తెలిపారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియను పరిశీలిస్తూ సిబ్బందికి తగు సలహాలు సూచనలు ఇవ్వాలని ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు.అనంతరం కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లా డుతూ సర్వే కొరకు జారీ చేసిన బుక్‌లెట్‌లోని అంశాలలో ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో వివరాలు నమోదు చేయాలని సూచించారు.సర్వే ప్రక్రియను సూపర్వైజర్లు,మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని,సర్వేకు ఒకరోజు ముందు గ్రామాలు,పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని సూచించారు.సర్వేపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మొద్దని పేర్కొన్నారు.సర్వేకు నియమించిన ఎన్యూమరేటర్లు ఉపాధ్యాయులు, అంగన్వాడీ,కార్యదర్శులు,డిఆర్డీవో,సిబ్బంది మాత్రమే ఇంటింటికి వస్తారని,ఇతరులు వస్తే సమాచారం ఇవ్వొద్దని ప్రజలకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్,అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి,ఆర్డీవో మధుసూదన్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో మరింత నమ్మకం పెరిగేలా పోలీసు సేవలు

**- బాధితులు, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలి**

**- బాధితుల ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం జరిగేలా చూడాలి**

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**- ముత్తారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సిపి**

ముత్తారం, ప్రభాతవార్త.





ప్రజల్లో మరింత నమ్మకం పెరిగేలా పోలీసు సేవలు అందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్‌ల విజిట్‌లో భాగంగా ముత్తారం పోలీస్ స్టేషన్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ముత్తారం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్‌కు మంథని సిఐ రాజు, ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ సిబ్బంది నుంచి సిపి గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ సిసిసి పిటిషన్‌ల వాటి రికార్డ్‌లను తనిఖీ చేశారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి స్టేషన్ పరిధి గ్రామ పంచాయతీలు, హామ్లెట్ గ్రామాలు, భౌగోళిక పరిస్థితులు, లా అండ్ ఆర్డర్ ఇష్యూస్, పొలిటికల్ సమస్యలు, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని తదితర అంశాలపై ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్‌ను అడిగి తెలుసుకున్నారు. అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికి ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. 2023 సంవత్సరానికి ముందు నమోదు కాబడ్డ పెండింగ్ కేసులను త్వరగా పూర్తి ి బ్బంది పని తీరు, నమోదు చేయబడిన కేసుల్లో చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ సంబంధించిన సమస్యలు, ప్రమాదాలు జరిగే ప్రాంతాలు ఉంటే గుర్తించి నివారణ చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. బ్లూకోట్స్ సిబ్బందితో మాట్లాడి డయల్ 100కు కాల్స్‌కు స్పందించి, వారు సంఘటన స్థలంకు చేరుకున్న టైం వివరాలు ట్యాబ్‌లో చెక్ చేయడం జరిగింది. బ్లూకోట్స్, ప్యాట్రోకార్ సిబ్బంది ముఖ్యమైన పాయింట్ బుక్స్‌లను తప్పనిసరిగా తనిఖీ చేయాలని సూచించారు. బ్లూకోట్స్ సిబ్బంది డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందించి వారు సంఘటన స్థలానికి త్వరగా చేసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేను సైతంలో భాగంగా ప్రజల, వ్యాపారస్తుల, ప్రజాప్రతినిధుల అందరి సమన్వయంతో సిసి కెమరాల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, ఫిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి, మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని సిఐ రాజు, ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ ఉన్నారు.




## ఇంటింటి కుటుంబ సర్వే

మంథని, రూరల్ ప్రభాతవార్త:



మంథనిమండలంలోని 35గ్రామపంచాయతీలో శనివారం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుటుంబ సర్వే ప్రారంభమైంది. మండలంలో నియమింపబడిన 99 మంది ఎన్నిమరేటర్స్ ఉదయం 9:30 నుండి ఈ సర్వేను ప్రారంభించారు. ఈ సర్వే ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించబడుతుందని మండల అభివృద్ధి అధికారి పూర్ణచందర్ రావు తెలిపారు. సర్వే ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. ఈరోజు నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు మంథని తాసిల్దార్ చిల్లపల్లిలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. అలాగే మండల అభివృద్ధి అధికారి వీలచవరం, పోతారం, ఉప్పట్ల, నాగారంలలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. అన్నిచోట్ల సజావుగా సాగుతున్నట్లు వారు తెలియజేశారు.

## ప్రతి హిందువు గోమాతను పూజించాలి

రామగిరి ప్రభాతవార్త



ప్రతి హిందువు గోమాతను పూజించాలి అని ప్రముఖ కాంట్రాక్టర్,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి అన్నారు. కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలోని ఆదర్శనగర్ లో శనివారం గోపాష్టమి ( గోకుల ) దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గోమాత పూజోత్సవ కార్యక్రమాన్ని కమాన్పూర్ విశ్వహిందూ పరిషత్తు ప్రఖండ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గోమాత పూజా విశిష్టతను పూజారి మనోజ్ శర్మ వివరించారు. గోవులో లక్ష్మి, గౌరీ, సరస్వతి మాతలు కొలువై ఉంటారని, మూడు కోట్ల మంది దేవతలు, చతుర్థశ పురాణాలు నిక్షిప్తమై ఉంటాయని పురాణాలు చెబుతున్నాయన్నారు. పంచామృతాల్లో గోక్షీరం, నెయ్యి, పెరుగు గోవు నుండి వచ్చేవేనని, వీటితో పాటు గోమూత్రం, గోమయం విశేష ప్రాధాన్యత కలిగినవి అని తెలిపారు. యజ్ఞ యాగాదుల్లో ఈ గోవు నుండి వచ్చే ఐదింటిని తప్పక ఉపయోగిస్తారని పేర్కొన్నారు. గో దూళి సైతం పవిత్రమైనదని వివరించారు. వ్యవసాయంలో గోవుకు ఉన్న ప్రాధాన్యత, గోవు శరీరంలో ఏ భాగంలో ఏ దేవుడు కొలువై ఉన్నాడో వివరించారు. అనంతరం గోమాతలకు మంత్ర పుష్పాలను సమర్పించారు.బియ్యం, బెల్లం, ఆవు పాలతో చేసిన క్షేరాన్నాన్ని తినిపించారు. తదుపరి ఆ క్షీరాన్నాన్ని భక్తులకు ప్రసాదంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ విశ్వహిందూ పరిషత్తు ప్రఖండ సూద్దాల మూర్తి, గోశాల నిర్వాహకులు,నల్లవెల్లి శంకర్, సుద్దాల ఉషారేఖ, సంధ్య, పద్మ, అనసూయ, లక్ష్మి, శశికళ, చంద్రకళ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వేకు పూర్తి స్థాయిలో ప్రణాళికలు సిద్ధం : కలెక్టర్

*చిలుకూరు, నవంబర్ 9 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైనదని సర్వేకు పూర్తి స్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. శనివారం చిలుకూరులో జరుగుతున్న సమగ్ర కుటంబ ఇంటింటి సర్వేను ఆయన పరిశీలించిన అనంతరం విలేకర్లతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 2698 మంది ఎన్యూరేటర్లు సర్వేలో పాల్గొన్నారని, వారం రోజుల్లో సర్వే పూర్తి చేసి డేటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఎన్యూమరేటర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని తెలిపారు.ప్రదానంగా శని,ఆదివారాల్లో వివిద పనుల నిమిత్తం ఉద్యోగాలు చేసేవాళ్లందరు ఇంటి వద్ద ఉంటారు కావునా ఈ రేండు రోజులు సర్వేను సమర్ధవంతంగా ప్రణాళిక ప్రకారం ముమ్మరంగా చేయాలని సూచించారు. నిబందనల మేరకు ఏలాంటి పొరపాట్లు జరగకుండా సర్వేను పూర్తి చేయాలని ఎన్యూమరేటర్లకు జూచించారు. అనంతరం హైస్కూలలో



ఓటర్ల నమోదు కోసం చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తహశీల్దార్ ధృవకుమార్, ఎంపిడివో గిరిబాబు, ఎంపివో జగదీష్, ఆర్ఐ మంత్రప్రగడ సీతయ్య, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు కార్యదర్శి శరీప్‌ద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం కోసం తల్లితండ్రుల ఎదురుచూపు

**దాతలు ఆదుకోవాలని విన్నపం వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్న చిన్నారి**

*హుజూర్‌నగర్ రూరల్, నవంబర్9,పభాతవార్త :*

ప్రభాతవార్త: తమ చిన్నారి వైద్యానికి ఆర్థిక సహాయం చేసి, ప్రాణాలను కాపాడండి అని తల్లిదండ్రులు దాతల సాయం కోరుతున్నారు. వివరాల్లోకి వెళితే హుజూర్‌నగర్ మండలం లక్కవరం గ్రామానికి చెందిన బాడిష వీరేష్ మోనిక దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు అందులో చిన్నపాప అయిన సాన్వి (22 నెలలు) కి ఈ నెల మొదటి తేదీన అనారోగ్యం పాలైంది బారినపడింది.చికిత్స కోసం పాప తల్లిదండ్రులు హుజూర్ నగర్ లోని ఆస్పత్రికి తీసుకువెళ్ళారు . పరీక్షలు చేసిన డాక్టర్ లు డెంగ్యూ జ్వరం వచ్చిందని పరిస్తితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు తీసుకెళ్లాలని డాక్టర్ సూచించారు. దీంతో హుటాహుటిన హైదరాబాదు రెయిన్ బో పిల్లల ఆసుపత్రిలో చేర్పించారు .ఆక్కడ పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు డెంగ్యూ తో పాటు న్యుమోనియా సోకిందని , ఆర్గాన్స్ అన్నీ దెబ్బ తిన్నాయని తేల్చారు . పాప వెంటిలేటర్ పై చికిత్సకు అందిస్తున్నారని అందుకు రోజుకు రు 2 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పారు . గ్రామంలో ఫోటోగ్రాఫర్ గా పనిచేసుకుని జీవించే తాము అంత ఖర్చుపెట్టలేక తమ పాపని బతికించుకునేందుకు ఆ తల్లి తండ్రుల పడే బాధ అంతా ఇంతా కాదు . ఐదు రోజులకే దాదాపు రూ పది లక్షల రూపాయలు ఖర్చు అయ్యాయని అందుకు తెలిసిన వారి దగ్గర అప్పు తెచ్చి వైద్యం చేయించామని తల్లిదండ్రులు తెలిపారు. చికిత్సకు మరో40 లక్షల దాకా ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారని తాము అంత ఆర్దిక స్తోమత లో లేమని చిన్నారి తండ్రి వాపోయారు . తమ చిన్నారిని బ్రతికించుకొనేందుకు ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నామన్నారు . దాతలు తమకు తోచిన సహాయం చేసి తమ చిన్నారిని కాపాడాలని సహాయం చేయదలిచిన వారు 9553389934 నంబర్ కు ఫోన్ పే , గూగుల్ పే ద్వారా అర్దిక సహాయం అందించాలని పాప తల్లి దండ్రులు కోరుతున్నారు



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పంచాయతీ కార్యదర్శులదే కీలక పాత్ర

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త,నవంబర్ 9*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి సర్వేలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ మరియు కుల సర్వేలో పంచాయతీ కార్యదర్శులే కీలక పాత్ర పోషిస్తున్నారని పంచాయితీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు పిడమర్తి ఇంద్రబాబు అన్నారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామాలలో హౌస్ లిస్టింగ్లో అన్ని కుటు ంబాలు నమోదయ్యేలా చూస ుకుంటూ ఒకపక్క ఎన్యుమరేటర్ గా విధులు నిర్వహిస్తూ మిగతా ఎ న్యూమరేటర్లకు గ్రామ పరిస్థితిలపై సమగ్ర సమాచారం అందిస్తూ సర్వే కి సహకరించడంలో పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర పోషి స్తునా ్నరన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు విజయవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శుల ఫోరం తరపున పిలుపునిచ్చారు



# టెండర్ల లో దక్కిన షాపులను కేటాయించాలి

*మిర్యాలగూడ, నవంబర్ 9 ప్రభాతవార్త*

సమస్య పరిష్కారం కావడం లేదంటూ... శనివారం నిరుద్యోగులు కొందరు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్), సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అంబటి వీర హనుమాన్,పందిరి అజయ్, కంట మని రాజశేఖర్ లు మాట్లాడుతూ ఉద్యోగాలు లేకపోయినా స్వయం ఉపాధి పొందేందుకు ఆరేళ్ల క్రితం ఎన్ టి ఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ కు అధికారులు నిర్వహించిన వేలంపాటలో 25 వేల చొప్పున డిపాజిట్ చేసి 35 మంది నిరుద్యోగులు షాపులు దక్కించుకున్నప్పటికీ....ఆరేళ్లు గడిచిన నేటి వరకు తమకు షాపులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రూ. 25 వేల చొప్పున తమ డిపాజిట్ డబ్బులు వారి వద్ద ఉండిపోగా టెండర్లలో 35 షాపుల పేరిట 1. 40 కోట్లు చెల్లించేది ఉందన్నారు. ఆ మొత్తం చెల్లించేందుకు తాము సిద్ధంగా ఉన్న షాపులు కేటాయించట్లేదన్నారు. గడిచిన ఆరేళ్లుగా మున్సిపల్ అధికారుల వద్దకు వెళ్తున్న స్పందించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ కాంప్లెక్స్ లో తమకు షాపులు కేటాయించబడ్డాయన్న నాటినుండి ప్రస్తుతం తాముంటున్న షాపు యజమానులు ఇష్టారాజ్యంగా లక్షల రూపాయల కిరాయి లు పెంచుతున్నారని, ఇదేమిటని ప్రశ్నిస్తే ఇష్టముంటే ఉండండి లేదంటే ఖాళీ చేయమంటూ నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ తమ సమస్యను పరిష్కరించాలని, కోరారు. అధికారులతో చర్చించి పరిష్కారం చూపుతామంటూ ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ లు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పున్న శ్రీనివాస్, వెంకటేష్, అక్బర్, ప్రసాద్, రాంబాబు కిషోర్ తదితరులు పాల్గొన్నారు



# సర్వే ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

*చింతలపాలెం ప్రభాతవార్త :*



.సర్వే ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తహసీల్దార్ సురేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వే ప్రక్రియపై ఎన్యుమూరెటర్స్ , సూపర్ వైజర్ లకు అవగాహన సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కులం అంశాలపై సర్వే చేపట్టాలన్నారు. ప్రతి ఇంటిలోని కుటుంబాల వివరాలను నమోదు చేయాలని, ఏ ఒక్క ఇంటిని వదిలిపెట్టవద్దని సూచించారు. అనంతరం సర్వేలో పాల్గొనే సిబ్బందికి కిట్లను అందించారు..కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో భూపాల్ రెడ్డి ,మండల స్థాయిఅధికారులు, టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# అసంఘటిత రంగ కార్మికుల కు వేతన చట్టం చేయటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

*హుజూర్‌నగర్ రూరల్, నవంబర్9, ప్రభాతవార్త:*



ఆనంఘటిత రంగ కార్మికుల సమగ్ర వేతన చట్టం చేయటంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని టి ఎన్ టి యుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి విమర్శించారు . శనివారం మండలంలోని వేపల సింగారం రామాలయం గుడి ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామీణ హమాలీల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ని ఎగుమతి దిగుమతి హమాలీల కూలీ, కాంటా కూలీ రేట్లు, ఇతర అలవెన్సు పెంచాలని అన్నారు. నిత్యం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా మండలం లోని ధాన్యం వ్యాపారులు, రైతులు హమాలీల కూలీ రేట్లు పెంచాలని ఆయన కోరారు. ఇళ్ళు లేని హమాలీలకి డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి కొండలు, మల్లయ్య, బ్రహ్మం ,రవి ,పురుషోత్తం పాల్గొన్నారు

# సమగ్ర సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తూ తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహించాలి.

**.జిల్లా జాయింట్ కలెక్టర్ రాంబాబు..నూతనకల్..**

*నవంబర్ 9 ప్రభాతవార్త..*



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించడంతోపాటు ఎలాంటి తప్పులు దొరలకుండా జాగ్రత్త వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాంబాబు సర్వే ఎన్యుమరేటర్లకు. సూపర్వైజర్లకు సూచించారు. శనివారం మండల కేంద్రంలో సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి, రాజకీయ,కుల సర్వేలో భాగంగా నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేలో ఎలాంటి తప్పులు దొరలకుండా జాగ్రత్త వహించాలని, కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను సేకరించడంతోపాటు, సర్వే పత్రంలోని ఆయా వివరాలకు సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత, వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్,ప్రభాత వార్త:** ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. (స్వీప్)ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2025లో భాగంగా కరీంనగర్ జిల్లావ్యాప్తంగా శనివారం, ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. శనివారం జిల్లాలోని పలు పోలింగ్ స్టేషన్లను కలెక్టర్ సందర్శించారు. జిల్లా కేంద్రంలోని ముకరంపురలో వాణినికేతన్ పాఠశాలలో, కొత్తపల్లి లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, రామడుగు మండలం వెదిర ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. 1 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు, మరణించిన వారి ఓట్లను తొలగించడంతోపాటు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నివాసాన్ని మార్చిన ఓటర్లు సైతం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వన్ పర్సన్ వన్ ఓటు విధానం పాటించాలన్నారు. డబుల్ ఓట్లను తొలగించాలని సిబ్బందికి సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని.. అర్హులు ఓటరుగా నమోదు చేయించుకోవాలన్నారు. నూతన ఓటరు గా నమోదుకు ఫామ్ 6, ఓటర్ ముసాయిదా లో అభ్యంతరాల కోసం ఫారం 7, సవరణలకు ఫారం 8 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలు. ఆన్ లైన్ వెబ్ సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కలెక్టర్ వెం టఅదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, తహసీల్దార్ రాజేశ్, తదితరులు ఉన్నారు.





# తిరుగులేని శక్తిగా భారతీయ జనతా పార్టీ

**- 10 కోట్ల సభ్యులు కలిగిన ఏకైక పార్టీ బిజెపి - బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు**



**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** ప్రపంచంలోనే భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా , దాదాపు 10 కోట్ల 50 లక్షల సభ్యులు కలిగిన ఏకైక పార్టీగా నేడు అవతరించిందని మాజీ శాసనసభ్యుడు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం రోజున కరీంనగర్ లోని ఎల్ఐసి భవన్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సంస్థాగత ఎన్నికల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బిజెపి సుపరిపాలనను ప్రజలంతా అర్థం చేసుకొని , పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 30 లక్షల పైచిలుకు సభ్యత్వ నమోదు జరిగిందన్నారు.అందులో కరీంనగర్ జిల్లా టాప్ ప్లేస్ లో ఉందన్నారు. నాయకులు కార్యకర్తల , పోలింగ్ బూత్ స్థాయి బాధ్యుల సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందన్నారు. 2030 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉందదని, అందుకే సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తిస్థాయిలో కంప్లీట్ చేయాలన్నారు. అలాగే యాక్టివ్ మెంబర్షిప్, సంస్థగత ఎన్నికల ప్రక్రియ నిర్వహణను సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయాలన్నారు. పార్టీ మెంబర్షిప్ కోసం కృషి చేసిన వారికే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. సమావేశంలో మాజీ శాసనసభ్యురాలు బోడిగే శోభ, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ డి.శంకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకటరెడ్డి, బత్తులవెంకన్న, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్, ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, జానపట్ల స్వామి జిల్లా, మండల బాధ్యులు , సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్లు , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో అంతర్జాతీయ అకౌంటింగ్ డే వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:** అంతర్జాతీయ అకౌంటింగ్ డే ను కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ముందస్తు వేడుకలని శనివారం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి తెలిపారు.ఈ వేడుకలకు కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించగా కరీంనగర్ ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్, డి నిరంజనా చారి, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ డి హరికాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా నిరంజన్ చారి మాట్లాడుతూ చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి రంగంలో ప్రతి ఆర్గనైజేషన్ లో చార్టెడ్ అకౌంటెంట్ల అవసరం ఉంటుందన్నారు. భారతదేశంలో ఇప్పుడు ఉన్న గణాంకాల ప్రకారం 10 లక్షల మంది చార్టెడ్ అకౌంటెంట్ల అవసరం ఉండగా, ఇప్పటివరకు రెండు లక్షల మంది మాత్రమే సర్టిఫైడ్ సి ఏ లు ఉన్నారని తెలిపారు.ఇంకా భారతదేశము ఆర్థిక అంశాల గణనలో కూడా అకౌంటెంట్ల పాత్ర కీలకమన్నారు.ప్రొఫెసర్ హరికాంత్ మాట్లాడుతూ టాలీ లాంటి అకౌంటింగ్ సాఫ్ట్ వేర్ కోర్సులు చేయాలని వాటిలో ప్రావీణ్యత సంపదించాలన్నారు. సమయం ఎలా కలిసి వస్తుందో ఒక ఆర్గనైజేషన్ కి సంబంధించిన అకౌంటింగ్ వివరాలని వాటి గోప్యతని ఎలా ఉంచాలో నేర్చుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. అనంతరం కళాశాలస్పాండెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అకౌంటింగ్ రంగంలో పారదర్శకత, నిజాయితీ, నైతిక ప్రమాణాల ప్రాముఖ్యత పెరుగుతోందన్నారు. వ్యాపార లావాదేవీలలో అవినీతి, ఆర్థిక లోపాలు వంటి అనైతిక ప్రవర్తన ఫలితంగా సంస్థ యొక్క విశ్వసనీయతకు ముప్పు కలుగుతుందన్నారు. ప్రతి ఆర్థిక లావాదేవీలు నైతిక ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, కామర్స్ విభాగం అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్,
ఎడ్యుకేషన్, మున్సిపల్ కార్పొరేషన్,
అంతర్గాం, రామగుండం,
జ్యోతి నగర్ ఎన్టిపిసి, సింగరేణి ప్రతినిధి.

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364